ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	సంవత్సరానికి	నెలకొకసారి
	రూ. పై.	రూ. పై.
మంచిత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌సెట్ లైన్ బ్లాకులు సకాలంలో చేసిఇవ్వగలము
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 10 | విజయవాడ, జులై 10, 1962 మంగళవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

సహకార పద్ధతిపై నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి

బృహత్తర ప్రణాళికను తయారుచేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

సహకార వ్యవసాయ సంఘాల కార్యకర్తలకు శిక్షణనిచ్చే ప్రతిపాదన గురించి పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 9—

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని సహకార పద్ధతిపై అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికను తయారు చేయాలని నిర్ణయించినట్టు ఆర్థిక, సహకార శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

ఆక్కడి రైతుల పరపతి అవసరాలను నిర్ణయించడానికి రిజర్వు బ్యాంకి అధికారుల బృందం ఒకటి త్వరలో ఆ ప్రాంతాన్ని సందర్శించ నున్నదని ఆయన తెలియజేశారు.

సహకార శాఖకు 1,79,23,500 రూపాయల మొత్తాన్ని కేటాయించాలని డిమాండ్సు ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి సహకార శాఖ వివిధ కార్యకలాపాలను సమీక్షించారు.

నాగార్జునసాగర్, మూసి తదితర ప్రాజెక్టు భూములకు, చిన్న, మధ్య రకం రైతులకు ఋణాల మొత్తాన్ని మూడవ ప్రణాళిక చివరి సంవత్సరం నాటికి 60 కోట్లకు పెంచాలని కూడా లక్ష్యంగా నిర్ణయించడం జరిగినదని ఆయన చెప్పారు.

ఈ లక్ష్యాలు కర్షక కుటుంబాలలో నూటికి 66 వంతులు, వారి పరపతి అవసరాలలో నూటికి 33 వంతులకు వర్తిస్తాయని ఆయన తెలియజేశారు.

మార్కెటింగ్ సౌకర్యాలను గురించి ఆయన ప్రస్తావించి, ఆంధ్ర కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ సహకార సంఘాల ద్వారా కిరోసిన్‌ను అమ్మించడానికి పూనుకున్నదని చెప్పారు.

నత్రజని ఎరువుల పంపిణీ బాధ్యత కూడా సహకార సంఘాలకు అప్పగించబడిందని. ఈ ఏడాది దాదాపు పదికోట్ల రూపాయల విలువగల ఎరువులను సహకార సంఘాలు అమ్మినవని ఆయన వివరించారు.

సహకార వ్యవసాయం

సహకార వ్యవసాయాన్ని గురించి ఆయన ప్రస్తావించి, తృతీయ ప్రణాళికలో

[మిగతా 1 వ కాలంలో]

సహకార వ్యవసాయం విషయంలో తీసుకొన్న చర్యలను గురించి ఆయన వివరిస్తూ, సహకార వ్యవసాయ సంఘాల కార్యనిర్వాహకులకు, కార్యవర్గ సభ్యులకు శిక్షణ గరపడానికి రాజేంద్రనగర్‌లోని గ్రామ సేవల శిక్షణ కేంద్రంలో ఒక విభాగాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుందని పేర్కొన్నారు.

తమ సభ్యుల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచేటందుకు ఆర్థిక సహాయాన్ని పొందడానికి వీలుగా కొన్ని ఫీల్డ్ కో ఆపరేటివ్ సొసైటీలను సమష్టి వ్యవసాయ సంఘాలుగా మార్చే సమస్యను సహకార శాఖ పరిశీలిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

రాజేంద్ర నగర్‌లోని సహకార శిక్షణ కేంద్రం నిర్వహణ

ఇండియా ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఇంతవరకు రిజర్వు బ్యాంకి కేంద్ర సంఘం, ఇండియా ప్రభుత్వం నిర్వహిస్తున్న రాజేంద్రనగర్‌లోని సహకారశాఖ అధికారుల శిక్షణ కేంద్రం నిర్వహణ బాధ్యతను త్వరలో హైదరాబాద్ సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్‌కు అప్పగించడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

సహకారవిద్య అనధికార సంస్థల బాధ్యతగా నిర్ణయించిన కారణంగా ఈ చర్య తీసుకొనడం జరుగుతున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

మూడవ ప్రణాళికలో సహకార పథకాలకు కేటాయింపు

మూడవ ప్రణాళికలో సహకార పథకాలకుగాను ఎనిమిది కోట్ల 59 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని, రెండవ ప్రణాళికలో వీటికి అరు కోట్ల 11 లక్షలు మాత్రమే కేటాయించబడిందని ఆయన తెలియజేశారు.

పంచవర్ష ప్రణాళికలలో వ్యవసాయోత్పత్తి పెంపుదల కార్యక్రమాలదృష్ట్యా నాల్గవ ప్రణాళికాంతానికి వ్యవసాయ దారులకుకావలసిన పరపతి అవసరాలలో కనీసం నూటికి 50 వంతులు సహకారసంఘాలేతీర్చాలన్న దీర్ఘకాల లక్ష్యాలను నిర్ణయించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

ఇందుకుగాను మూడవప్రణాళికలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సంఖ్యను 40 లక్షలకు పెంచాలని నిర్ణయించడం జరిగిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

రెండవ ప్రణాళికాంతానికి ఈ ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘాలు 15 లక్షల 89 వేలు వున్నాయి.

ప్రతి సంవత్సరం సహకార సంఘాలు మంజూరు చేసే స్వల్ప, మధ్య కాలం ఋణాల మొత్తాన్ని మూడవ ప్రణాళిక చివరి సంవత్సరం నాటికి 60 కోట్లకు పెంచాలని కూడా లక్ష్యంగా నిర్ణయించడం జరిగినదని ఆయన చెప్పారు.

ఈ లక్ష్యాలు కర్షక కుటుంబాలలో నూటికి 66 వంతులు, వారి పరపతి అవసరాలలో నూటికి 33 వంతులకు వర్తిస్తాయని ఆయన తెలియజేశారు.

మార్కెటింగ్ సౌకర్యాలను గురించి ఆయన ప్రస్తావించి, ఆంధ్ర కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ సహకార సంఘాల ద్వారా కిరోసిన్‌ను అమ్మించడానికి పూనుకున్నదని చెప్పారు.

నత్రజని ఎరువుల పంపిణీ బాధ్యత కూడా సహకార సంఘాలకు అప్పగించబడిందని. ఈ ఏడాది దాదాపు పదికోట్ల రూపాయల విలువగల ఎరువులను సహకార సంఘాలు అమ్మినవని ఆయన వివరించారు.

సహకార వ్యవసాయం

సహకార వ్యవసాయాన్ని గురించి ఆయన ప్రస్తావించి, తృతీయ ప్రణాళికలో

[మిగతా 1 వ కాలంలో]

అణుశక్తితో నడిచే జలాంతర్గాములు

రష్యా ఎక్కువగా తయారు చేసినట్టు అమెరికన్ సెనేటర్ వెల్లడి

వాషింగ్టన్, జులై 9—

అణుశక్తితో నడిచే జలాంతర్గాముల రంగంలో సోవియెట్ యూనియన్ గొప్ప పురోభివృద్ధిని సాధించిందని, ఇంతవరకు జలగర్భంనుంచి రాకెట్లను ప్రయోగించకుండా వున్నట్టయితే, అపనిని త్వరలోనే సాధిస్తుందని డెమొక్రాట్ సెనేటర్ జాక్సన్ నిన్న పేర్కొన్నారు.

కాంగ్రెస్ అణుశక్తి సెనేట్ సాయుధ సర్వీసుల సంఘంలో ఆయన సభ్యుడు.

రష్యన్‌లకు అణుశక్తి జలాంతర్గాముల బలం ఎక్కువ అయిందని. దాని కారణంగా అమెరికా తన పోలారిస్ అణుశక్తి జలాంతర్గాముల శక్తి పెంచుకో వలసి వుంటుందని సెనేటర్ జాక్సన్ అన్నారు.

[4 వ కాలం తరువాయి]

ఇందు నిమిత్తం 45 లక్షలు కేటాయించబడినవని పేర్కొన్నారు.

20 ప్రయోగాత్మక పథకాలకింద రెండు వందల సహకార వ్యవసాయ సంఘాలను నెలకొల్పవలసి వున్నదని, ఈ కార్యక్రమం అమలులో ఒక జాయింట్ రిజిస్ట్రార్‌ను నియమిస్తున్నామని ఆయన చెప్పారు.

సహకార ఋణ సంస్థలకు వాటా ధనం క్రింద ఈ ఏడాది 85 లక్షలు కేటాయించబడినదని ఆయన చెప్పారు.



పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల చంద్రసేన్

శ్రీ సేన్ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

డాక్టర్ రాయ్ జాడలలో నడుస్తామని బెంగాల్ కొత్త ముఖ్యమంత్రి అభిభాషణ

కలకత్తా, జులై 9—

పశ్చిమ బెంగాల్ కొత్త మంత్రివర్గం నేటి ఉదయం రాజభవనంలో ప్రమాణస్వీకారం చేసింది.

గవర్నర్ కుమారి పద్మజ నాయుడు వచ్చిన ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ కూడా గవర్నర్ ఆహ్వానంపై ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మిగిలిన మంత్రులు కూడా అధికార ప్రమాణ స్వీకారం చేశారు.

కొత్త మంత్రివర్గంలో ముఖ్యమంత్రి కాక, క్యాబినెట్ హోదాగల 14 మంది మంత్రులు పదకొండుమంది స్టేట్ మంత్రులు, పది మంది ఉపమంత్రులు వున్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమై 9-30 నిమిషాలకు ముగిసింది.

శ్రీ పి. సి. సేన్ జీవిత విశేషాలు

పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల చంద్రసేన్, డాక్టర్ బి. సి. రాయ్ వలనే టీచర్ రాష్ట్రంలో జన్మించారు. ఆయన 1897 లో సాహాబాద్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో జన్మించారు.

1918 లో ఆయన బి. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనారు.

1921 లో మహాత్మాగాంధీ ఆదేశానుసారం ఆయన సహాయనిరాకరణోద్యమంలో చేరారు. ఆయన మొత్తంమీద పన్నెండు సంవత్సరాలు జెయిలులో వున్నారు.

సమితిలో పీపుల్స్ చైనాకు సభ్యత్వం

కొమింటాంగ్‌ను వెళ్లగొట్టాలన్నంతకాలం లభించదని శ్రీ స్టీవెన్సన్ ఉద్ఘాటన

వాషింగ్టన్, జులై 9—

కొమింటాంగ్ చైనాను సమితినుంచి వెళ్ళగొట్టాలన్నంతకాలం పీపుల్స్ చైనా ఐక్యరాజ్యసమితి సభ్యురాలు కాలేదని తాను భావిస్తున్నట్టు అమెరికా ముఖ్య ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ ఉద్ఘాటించారు.

విదేశాంగ శాఖ బడ్జెట్‌పై ప్రతినిధులసభ అప్రోప్రియేషన్ ఉపసంఘం గత ఫిబ్రవరిలో జరిపిన రహస్య సమావేశంలో శ్రీ స్టీవెన్సన్ చేసిన ప్రసంగంపై నిన్న ఇక్కడ ఒక ప్రకటన విడుదలయింది.

పైన పేర్కొనబడిన పరిస్థితి మారడం జరిగితే తమ పరిస్థితి మరింత క్లిష్టతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచ సంస్థలో ప్రస్తుత చైనా ప్రాతినిధ్యం మార్చుపై క్రిందటి సమావేశంలో జనరల్ అసెంబ్లీలో జరిగిన ఓటింగ్‌పై వ్యాఖ్యానించ వలసిందని కోరగా శ్రీ స్టీవెన్సన్ పై అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

మద్రాసు రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తగు వాతావరణాన్ని కలిగించడంలో డి. ఎమ్. కె. అబంతంగా వున్నదని, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పొల్లాచిలో ప్రసంగిస్తూ చెప్పినట్టు కోయంబత్తూరు నుంచి వార్త.

మలేసియా అవతరణ

ఆగస్టు 31 వ తేదీన

కౌలాలంపూర్, జులై 9 — మలయా, సింగపూర్, ఉత్తర బోర్నియోలతో ఏర్పాటయ్యే మలేసియా ఐక్యరాజ్య వచ్చే ఆగస్టు 31 వ తేదీన అవతరించ వచ్చునని టుంకు అబ్దుల్ రహమాన్ సూచించారు.

ఆ రోజు మలయా అయిదవ స్వాతంత్ర్య వార్షికోత్సవము

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో త్వరలో లండన్‌లో జరుగనున్న చర్చలలో విభేదాలు వస్తాయని తాను అనుకోవడం లేదని ఆయన అన్నారు

మలేసియా పథకానికి తుదిరూప మివ్వడానికి ఆయన జులై 14 వ తేదీన లండన్ వెడుతున్నారు.

ఇంగ్లీషు బోధనా భాషగా జిల్లాకొక పబ్లిక్ స్కూలు స్థాపన

ప్రభుత్వం నిర్ణయించినట్టు అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రకటన

రాయలసీమ, సర్కార్లు, తెలంగాణాలలో ముందుగా మూడు పాఠశాలలు నెలకొల్పనున్నట్టు విశదీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 9—

ఇంగ్లీషు బోధనా భాషగాగల పబ్లిక్ స్కూల్సును జిల్లా కొకటి చొప్పున స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడు అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి రాజు వెల్లడించారు.

విద్యాశాఖ పద్దుపై జరిగినచర్చకు ఆయన సమాధానమిస్తూ ఉత్తర సర్కార్లు, రాయలసీమ, తెలంగాణాలలో తృతీయ ప్రణాళిక చివరి నాటికి ముగిసేలోగా ఒక్కొక్క పబ్లిక్ స్కూలును స్థాపించగలమని తెలియజేశారు.

మంత్రి సమాధానం తరువాత కోత తీర్మానాలు వీగిపోయినవి. పద్దును అసెంబ్లీ ఆమోదించింది.

ఇంగ్లీషు భాషపట్ల ప్రజలు తమ వైముఖ్యాన్ని విడనాడాలని శ్రీ పి. వి. జి. రాజు కోరారు. ఇంగ్లీషు భాషపట్ల తమ వైముఖ్యాన్ని విడనాడాలని శ్రీ పి. వి. జి. రాజు కోరారు. మన సంస్కృతిని అభివృద్ధి చేసుకుంటూ మన సంస్కృతిని అభివృద్ధి చేసుకుంటూ ఇంగ్లీషు భాషపట్ల ప్రేమ అవసరమే అయినా, సాంకేతిక విద్యాభ్యాసానికి మాత్రం ఇంగ్లీషు భాష అవసరమని చెప్పారు.

యూనివర్శిటీ విద్యలో ఇంగ్లీషు బోధనా భాషగా వున్నదని, ప్రాథమిక దశనుంచి ప్రాంతీయభాషలోనేవిద్యాభ్యాసానికి అలవాటు పడిన విద్యార్థులు విశ్వవిద్యాలయాల లోనికి వెళ్ళేసరికి ఇంగ్లీషు సరిగా అర్థంకాక అయోమయావస్థలో పడిపోతున్నారని మంత్రి అన్నారు.

హైస్కూలు దశలోనే విద్యార్థికి ఇంగ్లీషు భాషలో గట్టి పునాది వుండేటట్టు చూడాలని ఆయన అన్నారు.

యూనివర్శిటీలో బోధనా భాషను ప్రాంతీయ భాషకు మార్చవలెనా లేదా అన్న సమస్యను ఆ యా యూనివర్శిటీలే నిర్ణయించుకోవాలని ఆయన చెప్పారు.

ఈ సమస్యా పరిష్కారానికి ఒక కాల పరిమితిని నిర్ణయించరాదని. ఇది క్రమేణా పరిష్కారం కావాలని ఆయన అన్నారు.

గుంటూరులో మరొక విశ్వవిద్యాలయం

తృతీయ ప్రణాళికలో గుంటూరులో నాల్గవ విశ్వవిద్యాలయం స్థాపించడానికి ప్రయత్నిస్తున్నట్టు ఆయన చెప్పారు.

కాకినాడ స్త్రీల కళాశాలకు ఏటా 50 సీట్ల సంఖ్య నిర్వహణానికి అన్నపరిమితత్వానాయణ

మద్రాసు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా

మామూలుపరిస్థితికి వస్తున్నదట

కోయంబత్తూరు, జులై 9—నీలగిరి,దాని పరిసరప్రాంతాలలో గత రెండు రోజులుగా భారీవర్షాలు పడిన కారణంగా, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా క్రమేణ మామూలు పరిస్థితికి వస్తున్నదని విద్యుచ్ఛక్తి శాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

అయినప్పటికి, ముందుజాగ్రత్తల నిమిత్తం, విద్యుచ్ఛక్తి సరఫరాలో ప్రస్తుతమున్న లగ్గింపు విధానమే మరొకవారం కొనసాగగలదని ఆయన తెలియజేశారు.

పైకారా, మోయార్, కుందా జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలకు నీటిని సరఫరా చేసే రిజర్వాయర్లలోని నీరు గత రెండు రోజులుగా తగ్గిపోక నిలకడగానే వున్నదని అన్నారు.

నవఖాలి జిల్లాలో మత కలహాలు

ఆరుగురు మరణించినట్టు వార్త

కలకత్తా, జులై 9—నవఖాలి జిల్లాలోని (తూర్పు పాకిస్తాన్) కొన్ని ప్రాంతాలలో ఈ నెల ఒకటవ తేదీన మతకలహాలు సంభవించి సుమారు ఆరుగురు వ్యక్తులు మరణించారని, ఏభయిమంది గాయపడ్డారని. హిందూ మహాసభ పశ్చిమ బెంగాల్ శాఖ అధ్యక్షుడు శ్రీ నిత్యానంద బెనర్జీ నేడిక్కడ చేసిన ప్రకటనలో తెలియజేశారు

స్వామి దేవస్థానంవారు అంగీకరించారని ఆయన వెల్లడించారు.

తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న హైస్కూల్సు, కళాశాలలలోనిబ్బందితాత్కాలికపువర్తలపైనియమించబడినవారిని, వారిని రెగ్యులరైజ్ చేయగలమని మంత్రి హామీనిచ్చారు.

కొత్తగా ఏర్పడిన పొరుగు రాష్ట్రాలు కొన్నింటిలో పోల్చితే, విద్యారంగంలో మనం చాలా ముందు వున్నామని ఇది సంతృప్తికరమైన విషయమని ఆయన అన్నారు.

లోకంతీరు

"ఏ పని మీద వచ్చావో తరిగా చెప్పు; ఆ కబుర్లు చెప్పి తర్వాత చూడొచ్చు!"

అమెరికాచే ఆకాశంలో ఎత్తున అణ్వస్త్ర పరీక్ష

పసిఫిక్‌లో విజయవంతంగా ప్రయోగం

హొనోలులూ, జులై 9—

అమెరికా నేడు పసిఫిక్ ప్రాంతంలో 320 కిలో మీటర్ల ఎత్తున ఒక అణ్వస్త్రాన్ని ప్రేల్చింది.

ఈ అణ్వస్త్రాన్ని జాన్‌స్టన్ దీవినుంచి ప్రయోగించబడిన థార్ రాకెట్ ఆకాశంలోకి తీసుకొని వెళ్ళింది.

ఈ అణ్వస్త్రం ప్రేరినప్పుడు వెలువడిన భాగ, కాంతి జాన్‌స్టన్ దీవికి 750 మైళ్ళ (1200 కిలోమీటర్లు)దూరంలోవున్న హొనోలులుకు కనిపించింది.

హవాయి దీవులలోని టీచ్‌లలోను, కొండశిఖరాలపైన నిలబడిన వారికి సూర్యాస్తమయంలోవలె గులాబిరంగు కాంతి కనిపించింది.

పసిఫిక్ ప్రాంతంలో అమెరికా ఇప్పుడు జరుపుతున్న పరీక్షలలో ఇది 25 వ ప్రయోగం.

కేరళ మిశ్రమ ప్రభుత్వం కొనసాగింపుకు నిర్ణయం

కొన్ని విమర్శలు జరిగినా మరింత కృషి అవసరమని శ్రీ లాల్‌బహదూర్ ప్రకటన

తిరువేంద్రం, జులై 9—

కేరళలో ఇప్పటి కాంగ్రెసు-ప్రజా సోషలిస్టు మిశ్రమ ప్రభుత్వం ఇక ముందు కూడా కొనసాగుతుందని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ప్రకటించారు.

మిశ్రమ ప్రభుత్వం కృషి గురించి విమర్శలు జరిగినప్పటికి రాష్ట్రంలో ఉత్తమ లేకుండా పనిచేయడానికి ప్రజాసోషలిస్టు పాలనకు అనుగుణంగా మిశ్రమప్రభుత్వాన్ని కొనసాగించడానికి మరింత కృషి జరపడం అవసరమని తాను భావించినట్టు శ్రీ శాస్త్రి పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

మిశ్రమ ప్రభుత్వం ఒడుదుడుకులు లేకుండా పనిచేయడానికి ప్రజాసోషలిస్టు ముఖ్యమంత్రి శ్రీ పట్టంథానుపిళ్ళై, కాంగ్రెసు పార్టీ ఉప ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, మరి ఇద్దరు కాంగ్రెసు మంత్రులు శ్రీ పి. ఒ. చాకో, శ్రీ పి. పి. ఉమర్‌కోయాలు సద్యులుగా ఇష్టాగోష్ఠి సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ శాస్త్రి సూచించారు.

రాజకీయ విభేదాలకు దారితీసే ప్రధాన పరిపాలన వ్యవహారాలకు సంబంధించిన సమస్యల గురించి ఈ కమిటీ చర్చిస్తుందని ఆయన అన్నారు.

కొన్ని పోర్టుఫోలియోల పునర్విభజన గురించి కూడా తాను ముఖ్యమంత్రితో కొంత వరకు చర్చలు జరిపినట్టు కూడా కేంద్ర హోం మంత్రి శ్రీ శాస్త్రి వెల్లడించారు.

డాక్టర్ బి. సి. రాయ్ శ్రాద్ధకర్మ

కలకత్తా, జులై 9 — స్వర్గీయ డాక్టరు బి. సి రాయ్ శ్రాద్ధకర్మ నిన్న కలకత్తాలోని 36 నిర్మల్, చంద్రకుందర్ వీధిలో జరిగింది.

ఈ సందర్భంలో దివంగతులైన నాయకునికి శ్రద్ధాంజలి సమర్పించడానికై విచ్చేసిన, పలువురు ప్రముఖులుకూర్చున్న పందాల్‌లో పుష్పాలంకృతమైన డాక్టర్ రాయ్ చిత్రపటాన్ని ఉంచారు. వైదిక స్వాములు వేదాలు,

1962 జులై 10 మంగళవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ అష్టమి
అష్టమి : సా॥ 6-12
చిత్త : పూర్తి
వర్జ్యం: ప॥ 12-50 నుంచి 2-36 వరకు

* * *

1962 జులై 11 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఆషాఢ శుద్ధ నవమి
నవమి : రా॥ 7-59
చిత్త : ఉ॥ 6-35
వర్జ్యం : ప॥ 12-41నుంచి 2-26 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

రెండు గుర్రాల స్వారి

రెండు గుర్రాలపై ఒకేసారి స్వారి చేయడం తేలిక కాదని పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తెలుసుకొనగలుగుతున్నట్టు అనుకోవచ్చు నేమో! ఆయన స్వారిచేస్తున్న వాటిలో ఒక గుర్రం కళ్ళెం బిగించి వున్నంతవరకు ఎలా చెబితే అలా వినే నియంతృత్వం కావచ్చు. కాని, రెండవది మాత్రం కళ్ళెం బిగిస్తేనే చికాకుపడి, చిందులుతొక్కే ప్రజాస్వామ్యం. ఈ రెండింటిని సమానంగా నడిపించుకుపోవడం అయూబ్‌కే కాదు; ఆయన తలదన్నినవారికైనా సాధ్యం కాదు.

నియంతృత్వంలో తన పనిని మ్మకు నీరెత్తినట్టుగానే వున్నా, ప్రజాస్వామ్యానికి నేటి ప్రపంచంలో ఎంతో ప్రతిష్ఠ వున్నదయ్యే! ఏకపక్ష నియంతృత్వాన్ని అమలుజరుపుతున్న కమ్యూనిస్టు రాజ్యాలు సయితం తమ దేశంలోని రాజకీయ వ్యవస్థలను "పీపుల్స్ డెమోక్రసీ" అనే మేలిముసుగుతో సింగారించవలసిన అగత్యం కలుగుతున్నదయ్యే! పైగా, ప్రజాస్వామ్య రక్షణకై కంకణం కట్టుకొన్నట్టుగా చాటుకొంటున్న యునైటెడ్ స్టేట్స్‌తో తమ పాకిస్తాన్ నెయ్యం నెరపుతున్నదయ్యే! అయినప్పుడు తాను పచ్చి నియంతృత్వాన్ని కొనసాగిస్తే లోకనిందతప్పుతుందా? మసిపూసి, మారేడుకాయ చేసినట్టుగా, పాక్ రాజ్యాంగ వ్యవస్థ కూడా ప్రజాస్వామ్య వ్యవస్థే అన్నట్టు ప్రపంచానికి చూపించవలదా?

ఈ ఆలోచనతోనే ఒక కొత్త రాజ్యాంగాన్ని ఆయన పాకిస్తాన్‌కు ప్రసాదించాడు. దాని ప్రకారం ఎన్నికలను జరిపించాడు. కొత్త జాతీయ శాసనసభను సమావేశపరిచాడు. ఇంతవరకు అంతా సవ్యంగానే నడిచింది. అయితే, కొత్త రాజ్యాంగం ప్రెసిడెంట్ నిరంకుశాధికారాలను తొలగించలేదని, కొత్త ఎన్నికలు ఒక కపట నాటకమని, కొత్త శాసనసభ అలంకారప్రాయమైనదని గ్రహించడానికి పాక్ ప్రజలకు ఎంతో కాలం పట్టలేదు!

పాక్ ప్రజలలో చెలరేగిన ఈ అసంతృప్తికి ప్రత్యక్ష నిదర్శనం,—నిన్న ఢాకాలో జరిగిన అఖిల పక్ష రాజకీయ నాయకుల సమావేశం. ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా పాక్ రాజ్యాంగం రూపొందించబడిందని ఈ సమావేశం తీర్మానించింది. వయోజన సులందరికీ ఓటింగ్ హక్కుతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులే ప్రజాస్వామ్యబద్ధమైన నూతన రాజ్యాంగాన్ని రూపొందించగలరని ఇది ఉద్ఘాటించింది. రాజకీయ పక్షాల నిర్మాణ సందర్భంలో విధి నిషేధాలను ప్రవేశపెట్టడానికై ప్రభుత్వం నిర్మించగోరుతున్న శాసనాన్ని నియంతృత్వ చర్యగా ఇది నిరసించింది. కోల్పోయిన స్వాతంత్ర్యాన్ని పాక్ ప్రజలు తిరిగి సంపాదించుకోవాలని ఇది హెచ్చరించింది.

ఈ తీర్మానం ద్వారా వ్యక్తమౌతున్న అసంతృప్తి కేవలం తూర్పు పాకిస్తాన్‌కే పరిమితం కాదు; పశ్చిమ పాకిస్తాన్ కూడా సమానంగా అసంతృప్తి చెందుతున్నది. అరెస్టుల వలన, ఇతర చర్యల వలన ఈ అసంతృప్తిని అయూబ్ అరికట్టగలడా? ఈ లేనిపోని బెడదలన్నీ దేని కని ప్రజాస్వామ్యం అనే నాటకానికి, బూటకానికి పూర్తిగా స్వస్తిచెప్పి, కత్తీ లేని నియంతృత్వాన్ని తిరిగి నెలకొల్పగలడా?

జాడతెలియని కాన్‌బెరా విమానం

మధ్యప్రదేశ్‌లో కూలగా ఇద్దరు వైమానికులు మృతి చెందినట్టు వార్త

న్యూఢిల్లీ, జులై 9— మొన్న ఉదయం నుంచి జాడ తెలియకుండా పోయిన ఇ. ఏ. ఎఫ్. కాన్‌బెరా విమానం మధ్యప్రదేశ్‌లోని ఒక అడవిలో కూలిపోయిందని దానిలోని ఇద్దరు వైమానికులు మృతి చెందారని ఇండియా ప్రభుత్వం రక్షణశాఖ నిన్న ఒక ప్రకటన చేసింది.

ఈ ప్రమాదకారణాలను గురించి విచారణ జరగాలని ఉత్తరువు చేయబడినట్టు కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ఈ ప్రమాదంలో మరణించిన ఇద్దరు వైమానికుల పేర్లు ఫ్లయిట్ లెఫ్టినెంట్, పి. బి. లాబన్, ఫ్లయింగ్ ఆఫీసర్ పి. కె. శర్మ.

కాలికట్, జులై 9- గత 24 గంటలలోను కుండపోతగా వర్షాలు పడినప్పటికి నేడు కూడా కాలికట్, తదితర పరిసర ప్రాంతాలు మేఘావృతమై వున్నవని భారీ వర్షాలు పడే సూచనలు వున్నవని తెలుస్తున్నది.

కాలికట్ నుంచి ఉదకమండలం, మద్రాసు వెళ్ళే ప్రధానమైన రహదార్లలో వరదనీటికి అనేకచోట్ల గండ్లుపడి రాకపోకలకు ఆటంకం కలిగింది.

రంగూన్ యూనివర్సిటీ మూసివేత

శనివారం అల్లరుల కారణంగా

రంగూన్, జులై 9—రంగూన్ యూనివర్సిటీని కాలవ్యవధియం లేకుండా మూసివేశారు. మొన్న విద్యార్థుల అలజడి కారణంగా ఈ చర్య తీసుకొనడం జరిగింది.

శనివారం జరిగిన సంఘర్షణలలో పోలీసులు కాల్పులుజరపగా 15 మంది విద్యార్థులు చనిపోయారు.

అల్లరిమూక మాటలకు లోబడవద్దని, క్రమశిక్షణారహితమైన చర్యలను తాము సహించబోమని, అవసరమైతే యూనివర్సిటీని శాశ్వతంగా మూసివేస్తామని ప్రభుత్వం విద్యార్థులను హెచ్చరించింది.

ఇంతవరకు తొమ్మిది మంది విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం జరిగింది.

మనాడలే యూనివర్సిటీని కూడా కాలవ్యవధియం లేకుండా మూసివేశారు. రంగూన్ యూనివర్సిటీ ఆవరణచుట్టూ రక్షణ బలాలు, రేడియోకార్లతో పోలీసులు కావలా కాస్తున్నారు.

యూనివర్సిటీ ప్రాంతంలో కర్ఫ్యూ విధించారు. అయిదుగురుకంటె ఎక్కువమంది గుమికూడడాన్ని నిషేధించారు.

రంగూన్ యూనివర్సిటీవైపునుంచి నేటి ఉదయం పెద్ద ధ్వని వినబడింది. పైనికులు యూనివర్సిటీ విద్యార్థి సంఘం కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు తెలియవచ్చింది.

పాట్నా సమీపంలో కారు ప్రమాదం

పాట్నా, జులై 9—ఇక్కడకు తూర్పుగా నున్న భక్తియార్‌పూర్ రాజాలోని బారియార్‌పూర్ గ్రామం సమీపంలో ఒక కారు బస్సుతో ఢీకొన్న కారణంగా కారులో చేసే ప్రయాణం చేస్తున్న వారిలో ఇద్దరు బాలురు వెంటనే మరణించారని, డ్రైవరు ఆస్పత్రిలో మరణించాడని తెలియవచ్చింది.

"పాకిస్తాన్‌లో పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వాన్ని నెలకొల్పాలి"

తూర్పు పాకిస్తాన్‌లోని అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఏకగ్రీవ తీర్మానం

ప్రస్తుత రాజ్యాంగం ప్రెసిడెంట్ అయూబ్‌కు తప్ప అన్యులకు ప్రాతినిధ్యం వహించడంలేదని విమర్శ

ఢాకా, జులై 9—

తూర్పు పాకిస్తాన్‌లోని రద్దుకాబడిన అన్ని రాజకీయపక్షాల నాయకులు నిన్న ఇక్కడ సమావేశమై, అయూబ్‌ఖాన్ రూపొందించిన రాజ్యాంగాన్ని నిరసిస్తూ, పూర్తి ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని, పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టాలని కోరారు.

ఇక్కడి స్టేడియంవద్ద జరిగిన బ్రహ్మాండమైన సభకు మాజీ ముఖ్యమంత్రి నురుల్ అమీన్ అధ్యక్షత వహించారు.

వయోజన ఓటింగ్ పద్ధతిపై ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు రూపొందించిన రాజ్యాంగమే దేశానికి సంతృప్తి కలిగిస్తుందని విస్పష్టంగా ప్రకటిస్తూ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సభవారందరూ ఏకగ్రీవంగా సమర్థించారు.

ప్రజాస్వామ్య సూత్రాలకు విభిన్నంగా పాకిస్తాన్‌పై రాజ్యాంగాన్ని విధించడం జరిగిందని, ప్రస్తుత రాజ్యాంగం జాతీయ సమైక్యాన్ని సాధించలేదని తూర్పు పాకిస్తాన్ ప్రజలు భావిస్తున్నారని ఆ తీర్మానంలో ప్రకటించారు.

ప్రాథమిక సత్వాలకు హామీనిస్తూ, పార్లమెంటరీ ఫెడరల్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాజ్యాంగాన్ని తయారు చేయడానికి వయోజన ఓటింగ్ పద్ధతిపై రాజ్యాంగ సభను ఏర్పాటు చేయాలని వారు గట్టిగా కోరారు.

కాంతియుత మార్గాలద్వారా ఈ లక్ష్యాల సాధనకై పాకిస్తానీయులందరూ విదాదాలను విస్మరించి సమైక్యం కావాలని సభవారు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు సుహ్రవర్దీ, మౌలానా ఐషాని, ఖాన్ అబ్దుల్‌గఫర్‌ఖాన్, అబ్దుల్ సమాద్, ఖాన్ అచల్‌పాయి లను నిర్వందించినందుకు తీర్మానంలో తీవ్ర నిరసన ప్రకటించారు.

రాజకీయ పక్షాల ఏర్పాటుపై పాకిస్తాన్ ప్రభుత్వం ఈ మధ్య ప్రవేశపెట్టిన బిల్లు పట్లకూడా సమావేశంలో తీవ్ర ఆందోళన వ్యక్తపరచారు. ఈ చర్య ప్రజాస్వామ్య సంస్థల అభివృద్ధిని అణగద్రొక్కడానికి, దేశంలో ప్రజాస్వామ్యం పనిచేయకుండా చేయడానికి ఉద్దేశించిందని విమర్శించారు.

అందుచేత రాజకీయ పక్షాల ఏర్పాటుపై ఎట్టి ఆంక్షలు విధించరాదని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజల ప్రాథమిక సత్వాలను పునరుద్ధరించాలని అధ్యక్షుడు నురుల్ అమీన్ కోరారు

దేశానికి ఎటువంటి ప్రజాస్వామ్య, పార్లమెంటరీ ప్రభుత్వం తగునో నిర్ణయించడానికి పాకిస్తాన్‌లోని వివిధవర్గాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

మరొక మాజీ ముఖ్యమంత్రి అబ్దుర్ రహమాన్‌ఖాన్ మట్లాడుతూ, అయూబ్‌ఖాన్ ప్రసాదించిన ప్రస్తుత రాజ్యాంగం ఆయనకు (అయూబ్) తప్ప మరెవ్వరికి ప్రాతినిధ్యం వహించడంలేదని విమర్శించడంగానే సభికులు "సిగ్గు, సిగ్గు" అని నినాదాలు చేశారు.

సైనిక శాసనం, గవర్‌ఖాన్, సుహ్రవర్దీ వంటి నాయకుల అరెస్టులను షేక్ ముజిబుర్ రహమాన్ (అవామిలీగ్) తీవ్రంగా విమర్శించినపుడు అక్కడ వున్నవారంతా పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

కోల్పోయిన తమ స్వాతంత్ర్యాన్ని మళ్ళీ సంపాదించుకోవాలని, ప్రజాస్వామ్య పార్లమెంటరీ ప్రభుత్వం వ్యవస్థాపనకు సమైక్యంగా కృషిచేయడమే దీనికి ఉత్తమ మార్గమని అవామి పార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఉద్ఘాటించారు.

బాన్‌కు అడెనోవర్ పునరాగమనం

బాన్, జులై 9— పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడెనోవర్ ఫ్రాన్సులో వారం రోజులు పర్యటించి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

విమానాశ్రయంలో ఆయన ఒక ప్రకటన చేస్తూ, తన పర్యటన విజయవంతమయిందని ఉద్ఘాటించాడు.

జర్మనీ, ఫ్రాన్సుల మధ్య సన్నిహిత సహకారం లేకపోతే శాంతిని కాపాడడం కష్టమని ఆయన అన్నారు

అసెంబ్లీలో "ఆంధ్రజ్యోతి" సమ్మె ప్రస్తక్తి

ముఖ్యమంత్రిచే శ్రీవావిలాల ఆరోపణల ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9—"ఆంధ్రజ్యోతి" ప్రెస్సుకార్మికులు కొందరుఇటీవలసమ్మె చేసినప్పుడు వారిపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చేసిన ఆరోపణలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో తీవ్రంగా ఖండించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు అసెంబ్లీలో ఒక కాల్‌అటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, సమ్మె సందర్భంలో "ఆంధ్రజ్యోతి" కార్యాలయంముందు గుమికూడినజన సమూహాన్ని విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ దుర్భాషలాడారని, 'దారిని పోతున్న' శ్రీజొన్నలగడ్డ రామలింగయ్య అందుకు అభ్యంతరం తెలుపగా, ఆయనను కొట్టి, అరెస్టు చేశారని ఆరోపించారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఒక ప్రకటన చేస్తూ శ్రీ వావిలాల కథనం చాలా అతిశయోక్తులతో కూడివున్నదని అన్నారు.

శ్రీ రామలింగయ్య దారినిపోతున్నవాడు కాడని ముఖ్యమంత్రి చెబుతూ, ప్రెస్సుతో ఎలాంటి సంబంధం లేనివాడు సమ్మెకు నాయకత్వం వహించారని అన్నారు.

ఈ విషయాన్ని అసెంబ్లీ వరకు తీసుకురావడం తనకు విస్మయం కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

తాను జూన్ 14 వ తేదీన విజయవాడ వెళ్ళానని, అప్పుడు అధికారులతో మాత్రమే కాక, అనధికారులతో కూడా ఈ విషయాన్ని గురించి చర్చించానని, సమ్మెదారులు బందరు రోడ్డుపై వెడుతున్న కార్లను కూడా అడ్డగించినట్టు వారు తనకు చెప్పారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

సమ్మె ప్రారంభించిన రోజున పత్రిక వెలువడదని సమ్మెదారులు భావించారని, కాని, జూన్ 11 వ తేదీ పత్రిక వెలువడేసరికి వారు రెచ్చిపోయి, దౌర్జన్యాలకు దిగారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య సమ్మెకు నాయకత్వం వహించారని, ఈ విషయాన్ని ధైర్యంగా అంగీకరించకుండా ఆయన "దారినిపోతున్నవాడ"ని అనడం సముచితం కాదని ముఖ్యమంత్రి వాక్రుచ్చారు.

సమ్మెదారులపైకాని, వారి నాయకులపైకాని పోలీసులు అత్యాచారాలు జరిపారన్న వార్తలను ముఖ్యమంత్రి తీవ్రంగా ఖండించారు.

ఈ సంఘటనను స్వల్ప వ్యవధి ప్రశ్నపై అసెంబ్లీలో ప్రస్తావించడానికి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ నోటీసు ఇచ్చారు. అయితే, నేడు ఆయన సభలో లేరు.

దీనిపై స్పీకర్ మాట్లాడుతూ, రెండు ఒకే విషయానికి సంబంధించినైనందున తాను కాల్ అటెన్షన్ తీర్మానాన్ని అర్హతకు తీసుకుంటానని అన్నారు.

దానిపై శ్రీ తెన్నేటి విశ్వనాథం, మరికొందరు సభ్యులు మాట్లాడుతూ, కాల్ అటెన్షన్ తీర్మానాన్ని, స్వల్పవ్యవధి ప్రశ్నను కూడా అనుమతించాలని, ఇందువల్ల స్వల్ప వ్యవధిప్రశ్నపై సభ్యులు అనుబంధ ప్రశ్నల ద్వారా ఎక్కువ సమాచారం రాబట్టడానికి వీలవుతుందని వాదించారు

కాని, శ్రీ శర్మ అసెంబ్లీలో లేనందున కాల్ అటెన్షన్ తీర్మానాన్నే స్పీకర్ అనుమతించారు.

జనవాక్యం

బియ్యం రవాణారాక వ్యాగన్ల కొరత

కోస్తా జిల్లాలనుంచి బియ్యం ఎగుమతులకు వ్యాగన్లు లేక రైస్ మిల్లర్లు నానా బాధలకు గురియగుచున్నారు. వ్యవసాయ కరణం ప్రారంభమైనందున డబ్బు అందక రైతాంగం అవస్థలు పడుచున్నారు. మిల్లులోని సరుకులు ఎగుమతి అయిపోతుంటే మిల్లర్లు కొత్త కొనుగోళ్ళు చేయగలడుగాని, మిల్లులలోని సరుకులు చుక్కిపోతుంటేలేనికొక్కడి కొనుగోళ్లు ఎన్ని విజ్ఞప్తులు చేసుకొన్నా రైల్వే అధికారులదుందు నిరుపయోగంగా వున్నవి.

ఈ కరువులోనే వ్యాగన్ల కొరత అనునది అనవాయితీ అయిపోయింది. గత మూడు నాలు సంవత్సరాలుగా పరిస్థితి ఇల్లాగా తయారగుచున్నది. ఇదంతా ఎరిగి వుండికూడ దక్షిణ రైల్వేవారు ఈ దారల నివారణకు తగిన కర్యలు ముందే తీసుకొని యుండకపోవడం విచారకరం. ఎన్ని సార్లు కలిసి మాట్లాడినా "చూదాం - ఆలోచిద్దాం" అనే జవాబులు మినహా మరేమీ రావడంలేదు. ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు జిల్లాలలో వ్యవసాయ తడ్డుణం ముంచుకొచ్చి రైతాంగం సకాలంలో డబ్బు అందనందున అనేక బాధలను ఎదుర్కొంటున్నారు. కనుక పరిస్థితిని అర్థంచేసుకొని దక్షిణ రైల్వేవారు వెంటనే కొన్ని మాసాలుగా రిజిస్టరు కాబడిన ఇండెంట్లకైనా వ్యాగన్లను సరఫరా జేయగోరెదను. రాష్ట్ర ప్రభుత్వంకూడ ఈ విషయమై కేంద్ర ప్రభుత్వమునకు విన్నవించి ఈ విషమపరిస్థితిని మెరుగు పరచ ప్రార్థన.

కె రోశయ్య,
సహాయ కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్

* * *

యస్. యస్. యల్. సి తెలుగు పాఠ్య గ్రంథం

1962 - 63 సంవత్సరములు ఎస్. ఎస్. యల్. సి. తెలుగు పాఠ్య గ్రంథం వెల రెండు రూపాయలు. ఇంతకంటె ఎక్కువ చెల్లింపు వర్తని పుస్తకము అట్టమీద ఉన్నప్పటికి పామ్ఫ్లెట్లలో ఒక పుస్తకమనకు రు. 2.50 నయాపైసలు తీసుకొనుచున్నారు.

ప్రభుత్వం వారు ఈ విషయాన్ని గమనించి పుస్తక వ్యాపారస్థులు పుస్తకముమీద ఉన్న వెలకు అమ్మునట్టు తగిన మేర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

కోగంటి దుర్గా మల్లిఖార్జునరావు,
పామర్రు.

* * *

చీరాలకు రైల్వేబ్రిడ్జి

చీరాల పట్టణము ప్రముఖ వ్యాపార కేంద్రమై సుమారు 60 వేల జనాభా గలిగి యున్నది అందులో మూడవ భాగం రైల్వే రైనుకు పడమర భాగమునందున్నది. స్వర్ణ, కారంచేడు, కుప్పలమర్రి మొదలగు అనేక గ్రామాలనుంచి ప్రతిరోజు అనేకమంది వచ్చిపోవుచుందురు. బండ్లు వచ్చి పోవునపుడు గేట్లు వేయుటవలన గేట్లకు అటు, ఇటూ చాలాసేపు ప్రజలు నిరీక్షింప వలసి వస్తున్నది. కాని యింతవరకు రైల్వేలైనుపై ఒక బ్రిడ్జికూడ కట్టియుండలేదు. ఇది ప్రజలకు చాలా యిబ్బందిగా వున్నది.

కాన మునిసిపాలిటీవారు రైల్వేలైనుపై బ్రిడ్జి కట్టుటకు తగు ప్రయత్నం చేయుదురని నమ్ముతూ, దీనికి సదరన్ రైల్వేబోర్డువారు తగు సహాయము చేసి ప్రోత్సహించెదరని నమ్ముతున్నాను.

పట్టెం సత్యనారాయణ,
చీరాల.

* * *

చిలకలూరిపేటకు మంచినీటి సరఫరా

చిలకలూరిపేట పట్టణం బహుముఖంగా వృద్ధిచెందుతున్నది. ఈపట్టణం ప్రత్యేకమగా ఒంగోలు పరిశ్రమలో ఆంధ్రప్రదేశ్‌లో గణతికెక్కినది పట్టణ జనాభా సుమారు 25 వేలకు పైబడి యున్నది. మేజరు పంచాయతీ పాలు సరి ఆదాయం ఒక లక్ష 40 వేలు. పట్టణ ప్రజలకు చాలాకాలంగా మంచినీటి వసతి లేనందున, అనేక బాధలకు లోను గావలసి వచ్చుచున్నది.

ఈ సందర్భంలో గతంలో మాజీ పంచాయతీ అధ్యక్షులు, కీర్తిశేషులు కైల పరపు గుండయ్యగారు పట్టణప్రజలకు కిల్లుచున్న ఇబ్బందులను పలుమారు ప్రభుత్వం దృష్టికి తీసికొని రాగా, చివరకు ఈ పట్టణ ప్రజలకు, "మంచి నీరు - మురుగునీరు" పథకములకుగాను ప్రభుత్వమువారు 1959లో 13 లక్షల రూపాయల మంజూరు చేసినారు. కాని తదుపరి వారు గతించిన తర్వాత ఆ పథకములను అమలు జరిపించే సరైన కృషి లోపించడం పట్టణప్రజల దుర్దృష్టం. ఇట్టి సందర్భములో నేను పలుమార్లు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసికొనిపోగా, మునిసిపాలిటీ అయితేనే గాని, పై రెండు పథకములు అమలు జరగవని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు తెల్పియున్నారు. కనుక నేటి ప్రభుత్వం ప్రజలందరి ప్రధాన సమస్యలను గుర్తించి, మా పట్టణాన్ని మున్సిపాలిటీచేసి, పై రెండు పథకములను అమలుజరపవలసిందిగా మిక్కిలిగా ప్రార్థించుచున్నాను.

సి. యస్. రామశర్మ.
పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శి,
చిలకలూరిపేట.

కృష్ణా జిల్లాలో బంజరు భూముల పంపకం

ఇంతవరకు 14 వేల ఎకరాలకు పైగా పంచిపెట్టినట్టు జిల్లా కలెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు, జులై 9—

కృష్ణాజిల్లాలో ఇంతవరకు 1,344 ఎకరాల పల్లం, 13,484 ఎకరాల మెట్ట బంజరు భూములను బీదవారికి పంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎ. కరీం నిన్న ఇక్కడ తెలియజేశారు.

నూజివీడు, తిరువూరు తాలూకాలలో ఇంకా 5,429 ఎకరాల మేట్టభూమి కలదని, ఈ భూముల పంపకాన్ని కోరుతూ వచ్చిన 1,890 దరఖాస్తులు పరిశీలనలో వున్నవని శ్రీ కరీం చెప్పారు.

జూన్ 30 వ తేదీకి ఆంతమయ్యే ఫసలీకి జిల్లాలో భూమి శిస్తు వల్ల కోటి 80 లక్షల రూపాయలు వసూలు కావలసివుండగా కోటి 59 లక్షల రూపాయలు వసూలైనదని, వసూలు కావలసిన 24 లక్షల 34 వేల రూపాయల బుణాలలో, పది లక్షల 34 వేల రూపాయల మొత్తం మాత్రం వసూలైనదని ఆయన అన్నారు.

ఉయ్యూరు అగ్నిబాధితుల విషయమై ఆయన ప్రస్తావిస్తూ, వివిధ సంస్థలు ఇచ్చిన విరాళాలతో గతశుక్రవారం అగ్నిబాధితులకు ఒక్కొక్క కుటుంబానికి ఒక చీర, 25 రూపాయల చొప్పున పంచిపెట్టడం జరిగిందని ఆయన చెప్పారు.

ఈ అగ్నిబాధితులకు మూడు వేల రూపాయలు విరాళం ఇవ్వడానికి ఒక 'మిషన్' వాగ్దానం చేసిందని. ఈ మొత్తం అందగానే ఇటీవల అగ్నిప్రమాదానికి గురియైనవారికి దానిని పంచడం జరుగుతుందని శ్రీ కరీం చెప్పారు.

వరంగల్లు ప్రాంతీయ వైద్య కళాశాల

నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలని అభ్యర్థన

హైదరాబాద్, జులై 9—ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అభివృద్ధి సంఘం ఈ నెల 3, 5 తేదీలలో రాష్ట్ర శాసనసభా భవనంలో శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షతను సమావేశమైనది.

వరంగల్లులోని ప్రాంతీయ వైద్య కళాశాల నిర్వహణ బాధ్యతను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం స్వీకరించాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) గ్రామ పంచాయతీ సవరణ బిల్లును సమావేశంలో పరిశీలించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

1962-63 ఆర్థిక సంవత్సరానికి కమిటీ ఉపాధ్యక్షులుగా శ్రీ టి. రంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ విద్యా సంవత్సరానికి స్థానిక పరిపాలన, ప్రజా రోగ్య శాఖలకు, విద్య సమాజాభివృద్ధి శాఖలకు ఉపసంఘాలను ఏర్పాటు చేశారు.

కృష్ణమంచి విజయవాడ నీటి సరఫరా ఏర్పాట్లు

సమగ్ర పథకం ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 9—

కృష్ణానది నీరు ఆధారంగా విజయవాడ పట్టణానికి సమగ్రమైన నీటి సరఫరా అభివృద్ధి పథకాన్ని రూపొందించే విషయం ప్రస్తుతం పరిశీలనలో కలదని రాష్ట్ర మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

నేడు అసెంబ్లీ సమావేశంలో శ్రీ టి. పోతరాజు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పైవిధంగా చెప్పారు.

విజయవాడలో మంచినీటి సరఫరా పథకాన్ని పూర్తిగామార్చివేసి కొత్తపద్ధతిని ప్రవేశపెట్టడం కూడా ఈ పథకంలో ఒక భాగమేనని మంత్రి తెలియజేశారు.

శ్రీ పోతరాజు వేసిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, విజయవాడలోని కృష్ణలంకలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టబడిన నీటి సరఫరా పథకం అమలు జరుగుతున్నదని, అయితే సమగ్ర నీటి సరఫరా పథకానికి ప్రభుత్వానికి కాగలదని చెప్పారు.

కృష్ణలంకలో ప్రవ్వబడియున్న నాలుగు గొట్టపు బావులనుంచి మొదటి పది లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయబడుతున్నదని మంత్రి తెలియజేశారు.

పుష్కరంఘాట్ ప్రాంతంలో బదు గొట్టపు బావులను త్రవ్విన తర్వాత రోజుకు మంచినీటి సరఫరా 55 లక్షల గ్యాలన్లకు పెరిగిందని ఆయనన్నారు.

మరి కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, కృష్ణలంక నీటి సరఫరా పథకం విఫలం కాకపోయినప్పటికి, అనుకున్న ఫలితాలు కలుగలేదని మంత్రి అన్నారు.

సమగ్ర నీటి సరఫరా పథకానికి 45 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని, ఈ మొత్తం మూడు సంవత్సరాలలో పూర్తి కాగలదని మంత్రి తెలిపారు.

ఈ పథకాన్ని పరిశీలించే నిమిత్తం సాంకేతిక నిపుణులతో ప్రత్యేక సంఘాన్ని నియమించామనికూడ ఆయన తెలియజేశారు.

1965 సంవత్సరంలో చేసిన పైప్ లైన్ల స్థానంలో కొత్త వానిని వేసే ప్రతిపాదన కలదా? అని ఒక సభ్యుడు ప్రశ్నించగా మంత్రి సమాధానమిస్తూ, గత మాసంలో తాను స్వయంగా వానిని పరిశీలించానని, తగు చర్యలు తీసుకొనబడుతున్నవని చెప్పారు.

పచ్చేపేసలిలో కొత్తపేట (విజయవాడ) ప్రాంతంలో మంచినీటికై ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా వుండే నిమిత్తం, "బోర్ వెల్" పంపు నెట్లను ఏర్పాటుచేసే విషయమై తీవ్రమైన కృషి చేయబడుతున్నదని మంత్రి తెలియజేశారు.

అంతట ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పుష్కరంఘాట్ ప్రాంతంలో బదు గొట్టపు బావులను త్రవ్విన తర్వాత రోజుకు మంచినీటి సరఫరా 55 లక్షల గ్యాలన్లకు పెరిగిందని ఆయనన్నారు.

మరి కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, కృష్ణలంక నీటి సరఫరా పథకం విఫలం కాకపోయినప్పటికి, అనుకున్న ఫలితాలు కలుగలేదని మంత్రి అన్నారు.

సమగ్ర నీటి సరఫరా పథకానికి 45 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని, ఈ మొత్తం మూడు సంవత్సరాలలో పూర్తి కాగలదని మంత్రి తెలిపారు.

ఈ పథకాన్ని పరిశీలించే నిమిత్తం సాంకేతిక నిపుణులతో ప్రత్యేక సంఘాన్ని నియమించామనికూడ ఆయన తెలియజేశారు.

1965 సంవత్సరంలో చేసిన పైప్ లైన్ల స్థానంలో కొత్త వానిని వేసే ప్రతిపాదన కలదా? అని ఒక సభ్యుడు ప్రశ్నించగా మంత్రి సమాధానమిస్తూ, గత మాసంలో తాను స్వయంగా వానిని పరిశీలించానని, తగు చర్యలు తీసుకొనబడుతున్నవని చెప్పారు.

పచ్చేపేసలిలో కొత్తపేట (విజయవాడ) ప్రాంతంలో మంచినీటికై ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా వుండే నిమిత్తం, "బోర్ వెల్" పంపు నెట్లను ఏర్పాటుచేసే విషయమై తీవ్రమైన కృషి చేయబడుతున్నదని మంత్రి తెలియజేశారు.

ప్రభుత్వ విధాన ప్రకటనలు

"అసెంబ్లీ సమావేశం జరుగుతున్నప్పుడు వాటిని వెలుపల ప్రకటించరాదు"

తిరిగి స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 9—

అసెంబ్లీ సమావేశం జరుగుతున్నప్పుడు సభకు వెలుపల ప్రభుత్వ విధానాలను ప్రకటించరాదని నేడు స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తిరిగి ప్రభుత్వానికి సలహా నిచ్చారు.

ప్రభుత్వ విధానాన్ని సూచించే ప్రకటనలను గజె

వనితావని

ఆంధ్రజ్యోతి

ప్రతి మంగళవారం ప్రచురణ

అంధుల సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యత

"మాకు భగవంతుడే ఎలాగూ అన్యాయం చేశాడు. ఇక ఇప్పుడు మాకు వేరే అన్యాయం జరుగుతుందని కొత్తగా బాధపడడ మెందుకు...మళ్ళీ మా అంధకార ప్రపంచంలోకి కూలబడిపోతాం" అన్నాడు బి. ఏ. పాసయిన ఒక అంధ యువకుడు.

"అంతేమరి...అయినా మనకీ త్రిశంకు స్వర్గం ఎందుకు కల్పించాలి. మనలో ఆశలు రేకెత్తించి, మళ్ళీ వాటిని ఆర్పేయడం ఎందుకు" అంది ప్రక్కనే కూర్చున్న అంధ యువతి.

"నిజమే...నాకు ఈ బి.ఏ. పూర్తిచేయాలని లేదు...చదివి ఏ లాభం...మీ యిద్దరి లాగానే నేనూ ఆ రామ్‌పూర్‌లో కాటికి కాళ్ళు చాచిన ఆ ముసలమ్మలతో పాటు కూర్చోవలసిందేగా" అన్నాడు మరో అంధ యువకుడు.

వాడు ముగ్గురూ అలా నిస్పృహగా, నిరాశగా మాట్లాడుతూవుంటే, వింటూవున్న వారి మనసులు నిజంగా కరిగి నీరయ్యాయి. అయితే వారి నిస్పృహ ఏ ఒక్కరి సాయం వల్లో, ఏ అన్నం పెడితేనో, బట్టలిస్తేనో, లేక కొద్దిపాటి ఆర్థిక సాయం చేస్తేనో, పోయేది కాదు. వారి సమస్యలు పెద్దవి. ముఖ్యంగా ప్రభుత్వ సాయం, ప్రోత్సాహం లేనిదే ఒప్పట్లాన విడిపడవు.

మన రాష్ట్రంలోనే ఇరవైవేలమంది అంధులున్నారు. పెద్దలూ, పిన్నలు, స్త్రీలూ, పురుషులు కలిసి. బ్రెయిల్ పద్ధతిన వారికి ప్రత్యేక విద్యావిధాన ముండనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే అబ్బులు ఎన్ని ఉన్నాయి అంటే కేవలం నాలుగు మాత్రమే.

శ్రీమతి
రమాదేవి

కడపలో ఒకటి, రెంటచింతలలో ఒకటి, గుంటూరులో ఒకటి, హైద్రాబాద్‌లో ఒకటి. ఇందులో మళ్ళీ రెండు చాలా చిన్నవి. ఎయిడెడ్ పాఠశాలలు. మొత్తం వీటన్నింటితో కలిపి 250 మంది విద్యార్థులవరకు మాత్రమే కటాకటి వసతి సౌకర్యాలు లభిస్తున్నాయి. ఆ సౌకర్యాలు కూడా కేవలం ఒక్కొక్కరికి ఎనిమిది రూపాయలలోనే లభ మవావి. ఎనిమిది రూపాయలు తిండికే సరిపోతాయా. బట్టకే సరిపోతాయా, చదువు సరిపోతాయా?... ఈ విషయంలో సంక్షేమ శాఖ వారు మూడవ పంచవర్ష ప్రణాళికలో గట్టి ప్రయత్నం చేయబోతున్నారని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ అన్నారు. ఇదముదావహమైన విషయం. గ్రుడ్డివారికి విద్య, సంగీతం, చేతిపనులే వెలుగురేఖలు. అలాంటప్పుడు ఇప్పుడున్న నాలుగు పాఠశాలలు చాలవు. మరికొన్నింటిని అన్ని ప్రదేశాలలో వున్నవారికి అనువుగా రాజమండ్రి, ఏలూరు వరంగల్లు ఇలాగ కొన్ని ప్రదేశాలలో వాటిని నెలకొల్పవలసిన అవసరం ఎంతేనా కనబడుతోంది. అంతేకాకుండ ఈ పాఠశాలలలో మల్టీపర్పస్ కోర్సుని ప్రవేశపెట్టినట్లయితే ప్రస్తుత విద్యావిధానాన్ని అనుసరించి కూడా ఉంటుంది. విద్యార్థులకు ఉపయోగకరంగానూ ఉంటుంది.

అంతేకాకుండ ఇప్పుడు ప్రస్తుతం ఉన్న రెండు ఎయిడెడ్ పాఠశాలలకు కూడ ప్రభుత్వం వారి దగ్గరనుంచి మరికొంచెం ఎక్కువ మొత్తాలు లభిస్తే అవి మరికొంత అభివృద్ధి చెందుతాయి. గుంటూరులోఉన్న పాఠశాలలో కేవలం పది పదహేనుమంది విద్యార్థులే ఉన్నారు. అంతకంటె ఎక్కువ మంది నివేశ్యకోవాలంటే వారికి సరి అయిన వసతి సౌకర్యాలు కల్పించడానికి ఆర్థిక ఇబ్బందులున్నాయి. అందుచేత ప్రభుత్వం వారు అలాంటి పాఠశాలలకు మరికొంత ఆర్థిక సహాయంచేస్తే పదిహేనుమందికి బదులు అక్కడ వందమంది విద్యార్థులకు వసతి కల్పించవచ్చు.

ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కావలసిన ప్రేమలు, బ్రెయిలు పుస్తకాలు మొదలైనవి డెహ్రాడూన్‌నుంచి రావాలి అక్కడే ప్రెస్, ఇతర వసతుల్లు తయారీకి ఏర్పాట్లు ఉన్నాయి. అక్కడ వని మరికాస్త చురుకుగా సాగకపోతే ఇప్పుడు చదువుకుంటున్న కొద్దిమంది విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికే అవసరమయిన వాటిలో సగం కూడ వారు సప్లయి చేయలేక పోతున్నారు. క్లాసు కంతకీ ఒకే ఒక్క పాఠ్యపుస్తకం. ఒక్కొక్క పాఠం టీచరు చెబుతూఉంటే బ్రెయిలు లిపిలో వాళ్ళే రాసుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు. తప్పుల తడకలతో వ్రాసుకుంటారు. ఆ తప్పుల్నే తిరిగి తిరిగి వల్లిస్తారు. అందుచేత ఆ బ్రెయిల్‌లో పిల్లలకు కావలసిన పాఠ్యపుస్తకాలనయినా ఎప్పటికప్పుడు అచ్చు వేయించి సప్లయి చేయాలి. మిగతా పరికరాలనుకూడ, ముడి సరుకు దొరకడం లేదన్న కుంటి సాకులు చెప్పకుండా సరఫరా చేయాలి. కుంటి సాకు అని ఎందు కంటున్నానంటే డెహ్రాడూన్‌లో కలప, కొద్దిపాటి కర్ర దొరకడంలేదూ అంటే హాస్యాస్పదంగా లేదూ?

వారి కోసం ప్రత్యేకంగా ఎర్పడ్డ పాఠశాలలను అలా వదిలితే, ఇక అందరి కోసం ఏర్పడ్డ సంగీత పాఠశాలల సంగతి చూద్దాం. అక్కడ ఇటీవల కొందరు అంధ విద్యార్థులను చేర్చుకొనడానికి నిరాకరించారట. దానికి వారు చెప్పిన కారణం ఏమిటంటే అంధులు సంగీతానికి పనికిరారు అని. నిజంగా ఈ సమాధానం వింటే నవ్వాలో ఏడవాలో అర్థంకాదు. నూరదాన్‌కి ఎన్ని కళ్ళు ఉండి పాడగలిగాడు? కె. సి. డేకి ఎన్ని కళ్ళున్నాయి ... అంతవరకెందుకు మనం నిత్యం చూసే భిక్షకులలో బాగా పాడుతూ తిరిగేవాళ్ళేవరు...గ్రుడ్డివాళ్ళే... ఈ సంగతి ఆ అధికారులకు తెలియకకాదు. వారి మనసులపై కారు మబ్బులు క్రమ్మి ఉండడమే. ఇవి తొలగిపోవాలి. ఇలా అక్కడ ప్రవేశం దొరకని విద్యార్థులు బొంబాయిలోని గాంధర్వ విద్యా సంస్థలోని పరీక్షలకు కూర్చొవలసి వస్తోంది. ఉన్న ఊరులో అన్ని సౌకర్యాలు ఉండికూడ వాటిని పొందడానికి అనుమతి లేక, వ్యయ ప్రయాసలకు లోనై అంతంత దూరాలకు పోవలసివస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం వారు గట్టి కర్య తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

చదువు నేర్పడం, సంగీతం నేర్పడం, చేతి పనులు నేర్పడంసరే...తీరా ఇవి నేర్చుకున్నా వీరి స్థితి ఏమిటీ అంటే. వారు ఎద్దుకేటెడ్ బెగ్గర్సుగా మిగిలిపోవడం. వారిలో అజ్ఞానం గూడు కట్టుకుని ఉన్నప్పుడు భిక్ష మెత్తుకోవడానికి సంకోచ పడేవారు కాదు. కాని జ్ఞానదీపం వెలిగించుకున్నాక తిరిగి దానిని ఆర్పేసి "మీరు మీ మురికి కూపాలలోకి తిరిగి పొండి" అంటే న్యాయం ఎక్కడ? బి. ఏ. లు పాసయారు. కొందరు ఎమ్. ఏ. లు పాసయారు. మరి కొందరు సంగీతంలో మంచి ప్రావీణ్యం సంపాదించారు. కొందరు వివిధ రకాల వస్తువుల తయారీలో నిపుణత సంపాదించారు... ఎక్కడా ఎవరూ వీరిని వనిలోకి తీసుకోవడానికి నిరాకరిస్తే వారు వీధుల్లోనో, ఆఫీసుల్లోనో జీవన్మృతులలాగ బ్రతకడం, అమితమైన మానసిక బాధతో మానసికబాధ దేనికీ అంటే, వారి మనసులను దువ్వి మేల్కొల్పాము కనుక, ఏక్కడో ఒకళ్ళిద్దరిని మామూలు పాఠశాలలో టీచర్లగా తీసుకుంటే నెల తిరగకుండానే "అంధుల్ని అంధపాఠశాలల్లోనే చేయండి' అని వంపే ఊడిపడవు. ఈ లోపున ఏళ్ళు గడిచియడం, చెప్పేవాడూ అంధుడు, చెప్పించు పోతాయి. అంధ టీచర్లను శిక్షణ లభించడం కునే వసిచారూ అంధులే అయితే, పాఠం "ఏమిటీ ఇది" అని ఎవరైనా వారిమీద పరకూ సరే. క్రమశిక్షణ మూడేమిటి? సానుభూతి ఉన్నవారో, బాగా వలుకుబడి వున్న వ్యక్తులో; లేక చాలా ఏర్పడుకున్న అంధ సంక్షేమసంస్థవారో అడిగితే "ఆఫీసుల్లో చేపరు ఒకచేతినుంచి మరొకచేతికి వెళ్ళడం అంటే మాటలా.

మీకు తెలియనిదేముంది. "పైసు పడుతుంది" అంటారు. వారన్నదీ నిజమే అయితే ముఖ్యంగా ఇలాంటివారి విషయంలో ఆ ఓయడాలు సడలాలి. పని చురుకుగా సాగాలి...విధి చిన్నచూపుచూసిన ఆ దురదృష్టవంతులకు ప్రతి ఒక్క అధికారి ప్రతి పౌరుడు కొంత సానుభూతి చూపి. వారి వసులకోసం ఏ ఒక్కక్షణమో విసుగోకుండా వినియోగించాలి. నిస్పృహలో ఉన్నవారికి ఆశ చూపడం మానవత్వం అలాకాకుండా మరింత కృంగదీయడం రాక్షసత్వం.

ప్రభుత్వంవారు వారి సంక్షేమం కోసం కొంత డబ్బు కేటాయించారు. వారి సంక్షేమంకోసం పాటుపడుతున్నారు. అయితే అదేవిధంగా. వారి విషయంలో ప్రభుత్వ శాఖలలో మామూలుగా ఉండే నిబంధనలను కొంతవరకు సడలించి, వారి సౌకర్యం కోసం వారికి సంబంధించిన పనులను త్వరగా జరిపించితే చేస్తున్న సేవ నిరర్థకం కాకుండా వుంటుంది. అప్పుడే సరిఅయిన సంక్షేమ ప్రభుత్వం అనిపించుకుంటుంది.

అసలు ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని ఏర్పరచి ఈ గ్రుడ్డి వారి అవసరాలను ప్రత్యేక పద్ధతిలో త్వరిత గతిలో ఆ సంఘం ద్వారా తీర్చగలిగితే అప్పుడు నిజంగా ప్రభుత్వమే వారి కళ్ళుగా రూపొందుతుంది.

"కలువ కన్నులు"

దిండు గలేబుల డిజైన్
—కాసం యాదగిరి, జనగామ్

వంట: వార్పు

గాజరుతో కూర

కావలసిన పదార్థములు :

గాజరు ఒక శేరు, కరివేపాకు కట్ట, చిటికెడు పసుపు, ఉప్పు తగినంత, పెద్ద వైజు నిమ్మకాయ ఒకటి. పోపుసామాను : నాలుగు ఎండుమిర్చి, కొద్దిగా చిన్న చెంచాడు మినప్పప్పు, మరో చెంచాడు శనగపప్పు, కొద్దిగా ఆకులు, కొంచెం జీలకర్ర.

తయారుచేయు విధము : ముందర పెద్ద వైజులో ఏరుకున్న గాజరు దుంపలను నీళ్ళలో శుభ్రంగా కడగాలి. తరువాత పొట్టు తీసి లోపలఆకుపచ్చ భాగంకూడతీసెయ్యాలి. తరువాత ఎండుకొబ్బరి కోరేదానిలో యీ దుంపలను కోరుకోవాలి. తరువాత యీ కోరును కళాయివున్న గిన్నెలోగాని, స్టీలు గిన్నెలోగాని వేసి కొద్దిగా నీళ్ళుపోసి తగిన ఉప్పూ, చిటికెడు పసుపూవేసి బాగా వుడకబెట్టాలి. 4, 5 పొంగులువచ్చి చేల్తో ముట్టుకుంటే మెత్తగా అయ్యేవరకు వుడికించి. దానిని తీసి వేరే పళ్ళెములోవేసి నీళ్ళుపోయేటట్లు చూడాలి. కాస్త చల్లారాక అయితే చేతితోటే పిండెయ్యవచ్చు. తరువాత స్టీలు గిన్నె కుంపటిమీద పెట్టి, కాలినతరువాత పెద్ద చెంచాడు నూనెవేసి. కాగినతరువాత ఎండు మిరపకాయలు తుంపి వుంచుకున్నవి వేసి అవి వేగాక. కమ్మనివాసన వచ్చాక మినప్పప్పు, శనగపప్పువేసి అవి కూడ దోరగా వేగాక ఆవాలు,జీలకర్ర, కరివేపాకు వేసి ఒక నిముషం వుంచి ఆ పోపును ఒక పళ్ళెంలోకి తీసుకోవాలి. తరువాత గిన్నె కుంపటిమీద పెట్టి యింకా కొంచెం నూనె పోసి కాగాక యీ వార్చిపెట్టుకున్న కోరు వెయ్యాలి. అప్పుడు నిమ్మ వండు రసము గింజలు పడకుండా పిండి తరువాత కారము తినటాన్నిబట్టి మిరపకాయలనలిపిగాని లేక పూరికెనేగాని ఆ కూరలో వేసి 4 నిమిషాలువుంచి గిన్నెదింపి తరువాత మిగిలిన యీ పోపు అంతా వేసి కలియబెట్టి వడ్డించుకుంటే చాలా బాగుంటుంది. చెప్పడం గొడవేగాని చెయ్యటం చాలా తేలిక సుమా.

డి. సత్యవతి

జాతీయ పునర్నిర్మాణం కృషిలో మహిళల పాత్ర

"జాతీయ నిర్మాణంలో స్త్రీల పాత్ర" అన్న అంశం మన దేశానికి కొత్తదికాదు. ఇది కేవలం ఈ కాలానికేచెందిన నూతన పథకం అనుకోటం పొరపాటు. పూర్వంనుంచి పాశ్చాత్యదేశాల్లోనేకాక, మన దేశపు స్త్రీలు కూడా దేశాభివృద్ధికి, జాతి నిర్మాణానికి, ఎంతో కృషి చేశారు. ఎంతో త్యాగం చేశారు; మనం అనేక దేశాల చరిత్ర చదివితే, స్త్రీలు పురుషులవలె ఎన్నెన్ని రంగాలలోకిదూకి, ఎన్నెన్ని విధాలవారి దేశాభిమానాన్ని, సంఘాభిమానాన్ని చూపించారో తెలుస్తుంది.

మనస్సుకు ఉల్లాసం కల్గించటం కోసం స్త్రీలు, నృత్యం, గానం, మొదలైన కళలలో చూపిన ప్రతిభ, మానవజాతిలో అజ్ఞానాన్ని తొలగించటానికిగాను స్త్రీలు చేసిన విద్యావ్యాప్తి, మతాలలోని మంచి విషయాలు బోధించి ప్రజలలో స్త్రీలు తెచ్చిన మానసిక పరివర్తన, తమకంటే తక్కువగా వున్న దురదృష్టవంతులను పైస్థాయికి తేవడానికి స్త్రీలు చేసిన అఖండమైన కృషి — మొదలైనవన్నీ ప్రపంచంలో స్త్రీ జాతికి, ఒక ప్రత్యేకతను, ఒక ప్రతిష్ఠతను, ఒక ఉత్తమ స్థానాన్ని కల్పించాయి.

"నేటి పనిపాపలే రేపటి పౌరులు" అన్న విషయం మన స్త్రీలకు మొదటినుంచీ బాగా తెలుసు. కనుకనే పిల్లలను ఎంతో శ్రద్ధతోనూ, ఎంతో ప్రేమతోనూ, పెంచడానికి, వారి తెలివితేటలు సరైనమార్గంలో వృద్ధి పొందటానికి తగిన అనుకూల వాతావరణం

శ్రీమతి రాణి

కల్పించ డానికి, మానవజాతి అభివృద్ధికి సహాయపడే ఉన్నతభావాలను చిన్నప్పుడే వారి చిన్నిమనస్సులో నాటటానికి — మన స్త్రీలు ఎప్పుడూ కృషి చేస్తూనే వున్నారు. ఇది మనం గర్వించతగ్గ విషయం.

సృష్టిలో స్త్రీ, శక్తి స్వరూపం, అంటారు. స్త్రీలలో మానవజాతి అభివృద్ధికి తోడ్పడగల శక్తి ఎంతోకి దాగి వుంది. అవకాశం ఇస్తే ఆ శక్తి సర్వ మానవ కల్యాణానికి సహాయపడుతుంది. చాలా కాలం మన దేశం ఇంగ్లీషు వారిపాలన క్రింద వుండటంవల్ల. ప్రతిభావంతులైన పురుషులకే ఏ విధమైన అవకాశాలు వుండేవి కావు. ఇక స్త్రీల సంగతి ఇంకా హీనంగా వుండేది. కాని ఇప్పుడు మనది స్వరాజ్యం; ప్రపంచంలో మనదేశం ఒక విశిష్టస్థానాన్ని అందుకొన్నది. ఇప్పుడు స్త్రీలకు అన్ని రంగాలలో దేశసేవకి అఖండమైన అవకాశాలు వున్నవి. స్త్రీలు వారి శక్తిని వారు గుర్తించి, ఉన్నత ఆదర్శాలతో ఏదైనా కృషి ప్రారంభిస్తే వారు సంఘంలో సాధించలేని కార్యం లేదు; వారు దేశంలో తేలేని మార్పులేదు.

స్త్రీ, జాతీయ నిర్మాణానికి చేయవలసిన కార్యాలను గురించి ఆలోచించేటప్పుడు మన దేశపు ప్రత్యేక అవసరాలు, మన సాంఘిక కట్టుబాట్లు, దృష్టిలో పెట్టుకోవాలి. స్త్రీలు చేయవలసిన కార్యాలూ, ఈ కార్యాలు చెయ్యడానికి ఎలా నలుగురిని పోగుచేసుకోవాలి అన్న విషయాలను గురించి పరిశీలిద్దాము.

మనం ప్రతిరోజూ పత్రికలను చదువుతూ వుంటే, మన దేశం త్వరితగతిని సాధిస్తున్న అభివృద్ధి మనకు చాలా ఆనందం కలిగిస్తుంది. స్త్రీలుకూడా పురుషులవలె ఎన్నో మన కార్యాలు సాధించడానికి ఉబలాటపడతారు. కాని స్త్రీలు అన్ని రంగాలలో కాలు పెట్టటం కేవలం దండుగ. వారు తమ శక్తిని చిల్లర పనులకు ధారబోయకూడదు. స్త్రీ జాతికి అనుకూలమైన పథకాలను, వారు శక్తికి అందుబాటులో వుండే కార్యాలను వారు సాధించడానికి ప్రయత్నిస్తే. వారు కూడా దేశాభివృద్ధికి ఎంతో సహాయపడిన వారు కాగలరు.

ఇకముందు స్త్రీలు, చెయ్యవలసిన కార్యాల గురించి పథకం రూపొందించేటప్పుడు ప్రస్తుతం స్త్రీలు ఏ విధమైన కార్యాలను సాధిస్తున్నారో ఆలోచించాలి. మొదటి నుంచీ స్త్రీ స్థానం ఇంట్లోనే వంట చెయ్యటం, పిల్లలను పెంచటం తప్ప వారు ఇతర కార్యాలు ఏవీ తలపెట్టేవారు కారు. కాని ఈ నాడు స్త్రీ, యీ పనులన్నిచేస్తూ, ఇతర రంగాలలోకికూడా ప్రవేశించింది, స్త్రీ జాతిలో చాలామంది డాక్టరు, నర్సులు, టీచర్లు, అయినారు, అయితే కోట్లాది ప్రజలుగల మన దేశానికి వీరి సంఖ్య చాలదు. దీనికి గాను స్త్రీలు దూర దృష్టిలో ఒక ప్రణాళికను తయారు చేసుకోవాలి. శక్తివంతన లేకుండా కృషిచేసి ఎక్కువమంది స్త్రీలు డాక్టర్లు నర్సులు. టీచర్లు అయ్యేటట్టు చూడాలి.

ఈ కార్యాలను స్త్రీలు ఎలా సాధించాలి? దీనికిగాను వారు ఎలా నిర్మాణాత్మక కృషి చేయాలి అన్న విషయాలను గురించి కొంచం ఆలోచిద్దాం. మన రాష్ట్రపు అసెంబ్లీలలోనూ, పార్లమెంటులలోనూ. ప్లానింగ్ కమిషన్‌లోను స్త్రీల సంఖ్య ఎక్కువకావటానికి ప్రయత్నించాలి. అప్పుడే స్త్రీలు వారు దేశాభివృద్ధికి వేసిన సహాయ పథకాలను సమర్థంగా అమలులో పెట్టడానికి వీలవుతుంది. ఇదే కాక దేశ సేవకు సంఘసేవకుగాను, స్త్రీలకు తగిన శిక్షణ అవసరం. ఇలాంటివారి సంఖ్య పెంచడానికి ప్రయత్నం జరగాలి.

స్త్రీలు ముఖ్యంగా చేయవలసింది సాంఘిక సేవ. జాతీయ నిర్మాణంలో సాంఘిక సేవ అనేక రూపాలలో చేయవచ్చు. కాని ప్రస్తుతం స్త్రీలు ముఖ్యంగా బాల, బాలికల విద్య, ప్రజారోగ్యం, సంఘ సంక్షేమంవంటి విషయాలలో కృషి చేయడం మంచిది.

ప్రస్తుతం సాంఘిక సేవకు తగినవారు స్త్రీలలో చాలా కొద్ది మంది వున్నారు. కనుక కొంతకాలం వరకూ ఇటువంటి సాంఘికసేవ మాత్రమే చెయ్యడానికి స్త్రీలను అవకాశం వుంది.

విద్యావ్యాప్తి విషయంలో స్త్రీలు చేయవలసిన కృషి చాలా వున్నది. బాలబాలికలకు ఎనిమిది సంవత్సరాలు వచ్చేవరకూ వారి విద్య, స్త్రీలచేతులలోనేవుండాలనిఅభిప్రాయం శారీరకంగానూ, మానసికంగానూ చిన్న పిల్లలకు చదువు చెప్పడానికి పురుషులకంటే స్త్రీలే బాగా ఉపయోగ పడతారు. కోట్లకొద్దీ ప్రజలుగల మన దేశంలో అందరు చిన్న పిల్లలకు నిర్బంధంగా చదువు నేర్పటం అనేది చాలా పెద్దపని. దీనికిగాను శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కొన్నివేలు కావాలి చిన్న పిల్లలకి కేవలం చదువు చెప్పడమే వీరిపని కాదు. ముఖ్యంగా చిన్న పిల్లల మానసిక స్వభావం, దినదిన ప్రవర్తన సన్మార్గంలో వృద్ధిపొందడానికి కొంత బోధన చాలా అవసరం. మన దేశ రాజ్యాంగంలో మతానికి ఏవిధమైన స్థానంలేదు. అన్నిమతాలూ ఒక్కటే, అందరు ఒక్కటే కనుక బాలబాలికలకు మంచినడవడి, విశాల దృక్పథం చేకూరడానికి ఏఒక్కమతం పేరు ఎత్తకుండా, అన్నిమతాలలోని మంచివిషయాలను కథా రూపంగా బోధించాలి. భూమిమీద యుద్ధాలులేకుండా మానవులు హాయిగా జీవించాలంటే, ఇలాంటి మతసంబంధమైన పునాది. మానసికంగా ప్రపంచంలో అందరి పిల్లలకు చిన్నప్పుడే చెయ్యాలి, నైతిక బోధన విషయంలో కేవలం స్కూళ్ళలోనే కాక ఇండ్లలో కూడా తల్లిదండ్రులు కొంత శ్రద్ధతీసుకోవాలి, జాతీయ నిర్మాణంలో సరైన మార్గంలో చిన్న పిల్లలకు విద్య నేర్పడం, వారికి సరైన దృక్పథం కల్పించడం, స్త్రీలు సమర్థంగా నిర్వహించగలవని.

ఇక ప్రజారోగ్యం, సంఘ క్షేమంకోసం వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి గాను స్త్రీలలో ప్రస్తుతం ఉద్యోగస్తులే వున్నారు. ఈ విషయాల్లో సంఘసేవ చేయడానికి కేవలం ఉద్యోగస్తులేకాక, అభిలాషా, ఉత్సాహం గల యితర స్త్రీలకు కూడా ఎంతో అవకాశం వుంది.

చాలామంది స్త్రీలకు సంఘసేవకు ప్రత్యేకంగా కొంత పైము కేటాయించడం కష్టం అనిపించవచ్చు. కాని ప్రయత్నం చెయ్యాలి. ఓర్పు, త్యాగం-ఈ రెండూ పురుషులకంటే స్త్రీకే ఎక్కువ. కనుక స్త్రీలే దేశాభివృద్ధికి జాతి నిర్మాణానికి కాస్త ఎక్కువ త్యాగం చెయ్యాలి.

దోర్ కర్టెన్ మూలల డిజైన్
—బాను

శ్రీ గాల్‌బ్రేత్ మొన్న మెదక్ జిల్లా నరసాపూరు వెళ్ళినప్పుడు దారిలోని బహదూరుపల్లి బాల బాలికలు ఆయనకు స్వాగతం చెప్పారు ఈ ఫొటోలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కూడా చూడవచ్చు

టెండరు నోటీసు

తెనాలి తాలూకా అమృతలూరు పంచాయతీకి సంబంధించిన ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను 21-7-62 తేదీ సాయంత్రము 4 గంటలకు సీలు వేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 4-30 గం॥ లకు హాజరైన టెండరుదార్లు సమక్షమున టెండర్లు తెరువబడును. ఎస్టిమేటు దాఖలా నూటికి రూ 5/ అయిదు రూపాయలు వంతున డిపాజిటు చెల్లించిన రసీదుతో టెండర్లు దాఖలు చేయవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

నెం.	పనియొక్క వివరములు	ఎస్టిమేటు	దరావతు
1.	గ్రొత్తవల్లివారి బజారుకు మెటలు వేయుట	రూ 1900-00	95-00
2.	పాలిచెర్వు, పూరచెర్వుల మధ్యగా తురుమెళ్ళపోవు రోడ్డు మహమ్మదీయుల స్మశానములవరకు రబ్బిష్ వేయుట	రూ 1480-00	75.00
3.	పూరచెర్వు వుత్తరపువైపున కిట్టుపోయింది రిపేర్ మెంటు చేయుట	రూ 950-00	50.00
4.	మహమ్మదీయుల గళ్ళకి రబ్బిష్ వేయుట	రూ 400-00	20-00
5.	గ్రామములోని వీధులకు నైదు కాల్వలు తీయుట	రూ 500-00	25-00
6.	గ్రామములోని వీధులకు నైదు కాల్వలు తీయుట	రూ 440-00	25-00

(సం) యం భూషణం బి ఎ,
కార్యనిర్వహణాధికారి, అమృతలూరు పంచాయతీ.

అమృతలూరు 7-7-62



గుల్హాతీ కమిషన్ నివేదిక

ఈ నెలలో అందగలదని భావిస్తున్నట్టు కేంద్రమంత్రి శ్రీ అలగేశన్ వివరణ

1951 ఒప్పందం ప్రకారం అయినా తమకు కృష్ణాజలాలనుంచి ఎక్కువ వాటారావాలని శ్రీ నిజలింగప్ప వాదం

బెంగుళూరు, జులై 8—

కృష్ణా గోదావరి జలాల పరిశీలనకు నియమించబడిన గుల్హాతి కమిషన్ తన నివేదికను ఈ నెలాఖరునాటికి ఇండియా ప్రభుత్వానికి అందజేయగలదని భావిస్తున్నట్టు కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖలో మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ అలగేశన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు.

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కూడా ఈ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు.

ఎగువ కృష్ణా ప్రాజెక్టు పరిస్థితిని గురించి శ్రీ నిజలింగప్ప పత్రికా ప్రతినిధులతో ప్రస్తావిస్తూ 1951వ సంవత్సరపు ఒప్పందం క్రిందనైనా మైసూరుకు కృష్ణా నదీజలాల నుంచి ఎక్కువ వాటా రావలసి వున్నదని తాము కేంద్రానికి తెలియజేశామన్నారు.

ఈ వాటావిషయంలో గుల్హాతి కమిషన్ నివేదికకోసం వేచివుండన వరం లేదని, ఇందుకు సంబంధించిన రాష్ట్రాలన్నీ ఈ విషయాన్ని అంగీకరించినవని నిజలింగప్ప అన్నారు.

సి. పి. డబ్ల్యు. డి., బొంబాయి

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) ఫుడ్‌స్టోరేజి ఎలక్ట్రికల్ డివిజన్, సి. పి. డబ్ల్యు.డి.మరియు సూపర్‌వైజర్, బొంబాయి-77 వారిచే భారత రాష్ట్రపతి తరపున ఈ క్రింది పనులకై అనుమతి పొంది అర్హులైన సి. పి. డబ్ల్యు. డి. కాంట్రాక్టర్లు, ఎం. ఇ. యస్. ఆప్రోప్రియేట్ జాబితాలోని వారు రైల్వే, మరియు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. కాంట్రాక్టర్ల నుంచి ది 20-7-62 సాయంకాలం 3 గంటల వరకు ఐటమ్ రేటు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

విజయవాడ కృష్ణా కెనాల్ వద్ద రెండు గోడౌన్స్‌లో ఇంటర్నల్ ఇ. ఐ. ఏర్పాటు చేయుట. ఎస్టిమేటు మొత్తం రు 30,969/- ఎర్నెస్ట్‌మనీ రు 774/-. పూర్తి చేయుటకు గడువు 4 నెలలు.

2. ఆవదిలో రెండు ఫుడ్‌గ్రెయిన్స్ గోడౌన్స్‌లో ఇంటర్నల్ ఇ. ఐ. ఏర్పాటు చేయుట. ఎస్టిమేటు మొత్తం రు 32,068/-. ఎర్నెస్ట్ మనీ రు 801/-. పూర్తి చేయుటకు గడువు 4 నెలలు. టెండరు ఫారములు, నిబంధనలు అసిస్టెంట్ ఇంజనీర్, ఫుడ్ స్టోరేజ్ ఎలక్ట్రికల్ సబ్‌డివిజన్, సి. పి. డబ్ల్యు. డి., మద్రాసువారి వద్దనుండి ఒక్కొక్కదానికి రు 5/- చెల్లించి (వాపసు చేయబడనివి.) 18-7-62 తేదీ వరకుపొందవచ్చును. పైన తెలియజేయబడిన ఫుడ్‌స్టోరేజి ఎలక్ట్రికల్ డివిజన్, బొంబాయి వారి తరపున టెండర్లు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, ఫుడ్‌స్టోరేజి డివిజన్, సి.పి డబ్ల్యు.డి. మద్రాసు - 10 వారిచే- ది. 20-7-62 సాయంకాలం 3 గంటల వరకు స్వీకరించబడును. ఎర్నెస్టుమనీ సొమ్మును రిజర్వు బ్యాంకిలో డిపాజిట్‌చేసి, చలానా రసీదును టెండరుతోపాటుపంపవలెను. లేదా డిమాండు డ్రాఫ్ట్‌ద్వారా కాని, లేక షెడ్యూల్డు బ్యాంకులో కాల్‌రిసీట్ డిపాజిట్ చేసి కాని పంపవలెను.

నిర్ణయింపబడిన విధంగా ఎర్నెస్టుమనీ డిపాజిట్ చేయని టెండర్లు పూర్తిగా తిరస్కరింపబడును.

DA - 904 (19)/62

భూమి శిస్తు బిల్లులో ప్రధానమైన మార్పులు

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నిర్ణయాల వివరాలు

హైదరాబాద్, జులై 9—[భూమిశిస్తు బిల్లులో కొన్ని ప్రధానమైన మార్పులను సూచిస్తూ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ తీసికొన్న నిర్ణయాల ప్రధాన భాగాన్ని "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రకటించింది. మిగిలిన వివరాలు దిగువ పొందుపరుస్తున్నాము.
— డిటర్]

మాగాణి భూములకు సంబంధించినంత వరకు చిన్నతరహా నీటివనర్లు కలిగివున్న వాటిపై కనీసపు పన్నురేటును ఎకరానికి తొమ్మిది రూపాయలనుంచి ఏడు రూపాయలకు తగ్గించాలని పార్టీ సూచించింది.

మాగాణి భూములపై పన్నుల గరిష్ఠ పరిమితి ఎకరానికి 15 రూపాయలుగా వుంచడానికి పార్టీ అంగీకరించింది.

ఇట్టి భూములపై శిస్తుల పెంపుదల నూటికి నూరుపాళ్ళు కాకుండా యాభై వంతులకు తగ్గించాలనికూడా పార్టీ నిర్ణయించింది.

నెస్సు విషయంలోకూడా కొన్ని మార్పులను చేయాలని పార్టీ నిశ్చయించింది.

ఆంధ్ర ప్రాంతంలో రూపాయకు 8 అణాలుగా వున్న నెస్సు రేటును అయిదు, ఆరు అణాలమధ్య వుంచాలని పార్టీ అభిప్రాయపడింది.

తెలంగాణలో రూపాయకు అయిదు అణాలుగా వున్న నెస్సు రేటును మూడు అణాలకు లేదా నాలుగు అణాలకు తగ్గించాలని పార్టీ సూచించింది.

సంవత్సరానికి ఎనిమిది మాసాలు నీటి వనర్లు కలిగిన భూముల విషయంలో బిల్లులోని ప్రతిపాదనలలో మార్పులు చేయవలసిన అవసరం లేదని పార్టీ భావించింది.

పార్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పత్రికా విలేకరులకు తెలియజేస్తూ పార్టీ కార్యదర్శి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య పార్టీ సమావేశంలో సభ్యులు వెల్లడించిన అభిప్రాయాల దృష్ట్యా ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రతిపాదనలను చేశారని, వాటిని పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించిందని చెప్పారు.

నేడు జరిగిన పార్టీ సమావేశానికి శ్రీ అల్లూరిలోసహా 92 మంది సభ్యులు హాజరైనారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్రానికి కావలసిన ఆదనపు నిధులను దృష్టిలోపెట్టుకుని రైతులమీద పన్నుల భారాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించడమే తమ అభిమతమని చెప్పినట్టు తెలుస్తున్నది.

నీటితీరువ రేట్ల హెచ్చింపు ప్రతిపాదన

శ్రీ వావిలాల విమర్శ

హైదరాబాద్, జులై 8— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూటికి నూరుపాళ్ళు భూమి శిస్తు హెచ్చింపుకు బిల్లును ప్రవేశపెట్టి, దానిని సెలెక్ట్ కమిటీ పరిశీలించకముందే మెట్ట భూముల నీటి తీరువ రేట్లను నూటికి నూరు వంతులు పెంచాలని సంకల్పించడం ఆశ్చర్యకరమని శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడొక ప్రకటనచేశారు.

ప్రభుత్వం నీటి వనర్లనుంచి నీటి సదుపాయాన్ని పొందుతున్న అన్ని భూములనీటి తీరువా రేట్లు ఈ ఏడాది జులై ఒకటవ తేదీనుంచి ప్రారంభమయిన ఫసలీ సంవత్సరంనుంచి నూటికి నూరు పాళ్ళు హెచ్చింప బడగలవని జులై ఒకటవ తేదీన విడుదలయిన అసాధారణ గెజెట్‌లో ప్రచురించారు.

ఈ నీటి తీరువా రేట్ల హెచ్చింపుకు ప్రజలు తమ విముఖతను తెలియజేయగలరని, తమను అధికారంలోనికి తెచ్చినందుకు ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న రెండవ బహుమానాన్ని వారు ప్రతిఘటించ గలరని శ్రీ వావిలాల తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఢిల్లీలో భారీ వర్షాలు

న్యూఢిల్లీ, జులై 8— ఢిల్లీలో నిన్నటి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ఫలితంగా నేడు అయిదేండ్ల బాలుడొకడు మృతి చెందాడు. విమానం రాక పోకలకు కూడా ఆటంకం కలిగింది.

కువైట్‌నుంచి ఇక్కడకు రావలసిన బి. ఓ. ఏ. సి. విమానాన్ని తరాచీకి మరలించారు. నైనిటాల్ ప్రాంతానికి వెళ్ళవలసిన ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం సఫ్దర్‌గంజ్ విమానాశ్రయంలోనే నిలచిపోయి వుంది.

పాట్నా, జులై 8— దిహెంగ్ బైరాగ్నియాలమధ్య బాగ్మతి నది వరదలవల్ల దెబ్బతిన్న రైలుపంతెనను బాగుచేశారని, ప్రస్తుతం ఆ లైనులో రైళ్ళు యధాక్రమంగా నడుస్తున్నవని ఇక్కడకు అందినవార్త లతెలియజేస్తున్నవి. అయితే ఈ పంతెనమీదుగా పగలు మాత్రమే రైళ్ళ రాకపోకలు జరుగుతున్నవి.

చిన్నకార్ల ఉత్పత్తి ఫ్యాక్టరీ

ఈ నెలాఖరున కేంద్ర మంత్రివర్గం తుదినిర్ణయం

కోయంబత్తూరు, జులై 8—ప్రభుత్వ రంగంలో చిన్నకార్ల ఉత్పత్తి ఫ్యాక్టరీ స్థాపించాలన్న ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గం ముందున్నదని, విదేశీ మారక ద్రవ్యం చిక్కుల దృష్ట్యా దీనిని స్థాపించాలా లేదా అన్న విషయంలో మంత్రివర్గమే నిర్ణయం తీసికొనవలసి వున్నదని ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ నెలాఖరున మంత్రివర్గం సమావేశమై ఈ విషయంలో తుదినిర్ణయం తీసికొనగలదని ఆయన అన్నారు.

ఈ పథకానికి తాను సహకరించగలనని ఒక ఫ్రెంచి సంస్థ చేసిన సూచన ఈ నెలాఖరువరకు మాత్రమే అమలులో వుంటుందట కదా అని ఒకరు ప్రశ్నించగా శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ ఇదేమి పరిమితుల విధింపు నట్టం కాదన్నారు.

విదేశీ మారక ద్రవ్యం పరిస్థితి దృష్ట్యా మద్రాసులోని థర్మల్ విద్యుత్ కేంద్రానికి అవసరమైన పెద్ద బాయిలర్లను ఈ దేశంలోనే తయారు చేయడం సాధ్యం కాగలదా అన్న ప్రశ్నకు కేంద్ర మంత్రి జవాబు ఇస్తూ రెండు మూడు సంవత్సరాలవరకు ఇది సాధ్యం కాదన్నారు.

కోయంబత్తూర్‌లో శనివారం నాడు విపరీతంగా వర్షం కురిసి, పల్లపు ప్రాంతాలు మునిగి పోయినట్టు వార్త.

శ్రీ కె. కె. షా గోవాపర్యటన

పంజిం, జులై 8— కాంగ్రెస్‌పార్టీ నిర్మాణానికి సంబంధించిన కార్యకలాపాలపై అఖిలభారత కాంగ్రెస్ కమిటీప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా రేపు గోవాబయల్దుదేరుతున్నారు.

గోవా అడ్‌హాక్ కమిటీ సభ్యులు శ్రీ షాకు దబోలిమ్ విమానాశ్రయంలో స్వాగతమిస్తారు. విమానాశ్రయం నుంచి శ్రీ షా పిర్‌దాపేళ్ళి కాంగ్రెస్ కార్యకర్తల సభలోను, అడ్‌హాక్‌కమిటీ సమావేశంలోను ప్రసంగిస్తారు.

జులై 10వ తేదీన శ్రీ షా ఇక్కడకు వస్తారు.

మద్రాసు ముఖ్యమంత్రి షష్టిపూర్తి మహోత్సవం

భువనేశ్వర్, జులై 9 — మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ షష్టిపూర్తి మహోత్సవ సందర్భంలో ఏర్పాటు చేసే సమావేశానికి ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ అధ్యక్షత వహించడానికి అంగీకరించినట్టు తెలియవచ్చింది.

శ్రీ కామరాజ్ షష్టిపూర్తి మహోత్సవం ఈ నెల 16వ తేదీన జరుగనున్నది.

శ్రీ పట్నాయక్ ఏరిహేసవ తేదీన ఇక్కడనుంచి బయలుదేరి మద్రాసు వెడతారు.



వాకాడులో విద్యార్థుల భోజనశాలకు చిత్తూరుజిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మద్ మజ్‌రుల్ హక్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

ప్రకృతి చికిత్సా కేంద్రాలకు ప్రభుత్వం తోడ్పాటు

తృతీయ ప్రణాళికలో 25 లక్షలు కేటాయించినట్టు శ్రీమన్నారాయణ్ వెల్లడి

వారణాసి, జులై 8—

దేశంలోని ప్రకృతి చికిత్సా కేంద్రాలకు తోడ్పడే నిమిత్తం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ తృతీయ ప్రణాళికలో 25 లక్షల రూపాయలు కేటాయించినట్టు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ తెలిపారు.

ఈ ప్రకృతి చికిత్సా సంస్థలకు వివిధ రూపాలలో ఆర్థిక సహాయం అందజేయవలెనని నిర్ణయించినట్టు ఆయన వెల్లడించారు

వివిధ వ్యాధుల విషయంలో పరిశోధనలు సాగించే నిమిత్తం రిజిస్టరు కాబడిన పబ్లిక్ ప్రకృతి చికిత్సా కేంద్రాలను ధర్మసంస్థలకు నూటికి నూరుపాళ్ళు రికరింగ్, నాన్ రికరింగ్ గ్రాంటులులభించగలవని ఆయన విశదంచేశారు.

ఉత్తరప్రదేశ్ ప్రకృతి వైద్యుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ సహాయం తోడాటు ఈ చికిత్సా విధానంలో శిక్షణ కోర్సులు నిర్వహించడానికి అవసరమైన లేబరేటరీలను స్థాపించుకొనే నిమిత్తం ఇండియా ప్రభుత్వం నూటికి 75 వంతులు మేరకు ఆర్థిక సహాయం చేయగలదనికూడా తెలిపారు.

గ్రామప్రాంతాలలో లఘుపరిశ్రమల అభివృద్ధి

చర్చలకై ప్లానింగ్ కమిషన్‌చే సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 8— గ్రామప్రాంతాలలో లఘుపరిశ్రమల సత్వరాభివృద్ధి కార్యక్రమాన్ని గురించి ఈ నెల 21,22 తేదీలలో ప్లానింగ్‌కమిషన్ ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సమావేశంలో చర్చించబడగలదు.

ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, కేంద్రప్రభుత్వంలో ఇందుకుసంబంధించిన మంత్రిత్వశాఖల ప్రతినిధులు, గ్రామీణ అభివృద్ధి కార్యకలాపాలతో సన్నిహిత సంబంధంగల అఖిలభారతసంస్థల ప్రతినిధులు పాల్గొనగలరని తెలుస్తున్నది.

ఈ సమావేశం ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను గురించి నలభై నిర్ణీత ప్రాంతాలలో అభివృద్ధికోసం అమలుజరపవలసి సంకల్పించిన కార్యక్రమాలను గురించి చర్చించగలదట.

గ్రామీణ పరిశ్రమల స్థాపనకు స్థలాల నిర్ణయాన్ని గురించి ఏవి పరిశ్రమలు ఎక్కడ స్థాపించాలన్న అంశాన్ని గురించి కూడా ఈ సమావేశం చర్చించవచ్చునని తెలుస్తున్నది.

బ్రహ్మపుత్రకు తిరిగి ఉధృతంగా వరద

దిబ్రూఘర్, జులై 8— బ్రహ్మపుత్ర నది వరదలు తిరిగి ఉధృతరూపాన్ని దాల్చాయి. దిబ్రూఘర్‌వద్ద నేటి ఉదయం వరద మట్టం ప్రమాద సూచికకు అడుగున్నర అంగుళాలకు సైగా వుంది.

దిబ్రూఘర్ సబ్ డివిజన్‌లోని 15 గ్రామాలు తిరిగిపూర్తిగా జలమయమైనాయి, లంకలలోని గ్రామాలుకూడా నీటిలో మునిగిపోయినవి.

మోహన్‌ఘాట్ పట్టణంలో వరద నీరు ప్రవేశించకుండా కరకట్టను పటిష్ఠం చేస్తున్నారు. వరదకు గురి అయిన వారందరూ తమ తమ సామానులతో పశువులతో కరకట్టలమీద తలదాచుకొంటున్నారు.

పంజాబ్‌లో, పరిసరప్రాంతాలలో స్వల్పంగా భూకంపం

న్యూఢిల్లీ, జులై 8— నిన్న ఉదయం ఇండియా వాయువ్య ప్రాంతాలలోను పాకిస్తాన్, మధ్య ఆసియాలలోను కొద్దిగా భూమి కంపించింది.

ఇంతవరకు అందిన వార్తలనుబట్టి పెషావర్, బాటాలా(పంజాబు)లలో ఈ భూకంపపల్ల ఆస్తి నష్టం కలిగింది.

బాటాలలో ఒక ఇల్లు బీటలు వారిందని బెర్‌హంపూర్‌లో మరొక గృహం కూలిపోయిందని తెలుస్తున్నది.

నిన్న తెల్లవారుఝామున 4. 30 గంటలకు పలుసార్లు భూమి కంపించినట్టు అమృతసర్ నుంచి వార్త అందింది.

శ్రీనగర్, కాశ్మీర్‌లోని ఇతర ప్రాంతాలలోను, ఫిరోజ్‌పూర్‌లోను కూడా భూమి కంపించింది.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యం

తృతీయ ప్రణాళికలో వివిధ రాష్ట్రాలలో విస్తృత ప్రాతిపదికపై పథకాల అమలు

న్యూఢిల్లీ, జులై 8—

ప్రాథమిక పాఠశాలలలో పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజనం సమకూర్చే కార్యక్రమాన్ని అనేక రాష్ట్రాలు బృహత్తర ప్రాతిపదికపై ప్రారంభిస్తున్నాయి. మూడవ ప్రణాళికాంతానికి 150 లక్షల మంది పిల్లలకు ఈ కార్యక్రమాన్ని వర్తింపచేయడం జరుగుతుంది.

ప్రస్తుతం ఈ కార్యక్రమంకింద 40లక్షల మంది పిల్లలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం లభిస్తున్నది.

అధికార అంచనాల ప్రకారం ఇప్పుడీ పథకం కేరళలో 15 లక్షలమందికి, మద్రాసులో 13 లక్షల మందికి, పంజాబ్‌లో అయిదు లక్షలమందికి, మిగిలిన రాష్ట్రాలలో ఏడు లక్షలమంది పిల్లలకు వర్తిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని కొద్దిరోజులక్రితం ప్రారంభించడం జరిగింది.

మూడవ ప్రణాళిక ముగిసేనాటికి ఇంచుమించు అన్ని రాష్ట్రాలలోని బీదపిల్లలందరికీ కాకపోయినా, వారిలో చాలామందికిఉచిత మధ్యాహ్నభోజనం లభించగలదు.

తమ విద్యా ప్రణాళికలలో కొన్ని రాష్ట్రాలలో ఈ కార్యక్రమానికిగాను కొంత మొత్తాలను కేటాయించాయి. ఆంధ్రప్రదేశ్ 75 లక్షల రూపాయలను కేటాయించింది. దీనిలో కొంత సొమ్మును ఉచితంగా పుస్తకాలకు, తదితర వస్తువుల సరఫరాకు వినియోగిస్తారు.

ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమానికిగాను కేరళ 103.18 లక్షలు, మద్రాసు 211.36 లక్షలు, మైసూరు 36 లక్షలు, ఒరిస్సా 40 లక్షలు, అండమాన్ - నికోబార్ దీవులు 16 వేలు, పుదుచ్చేరి 8.5 లక్షలు కేటాయించాయి.

ఈ మొత్తాలు ప్రధాన అవసరాలకుకూడా సరిపోవని, ఇంకా దీనినిహెచ్చించాలని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడింది.

ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమం 1945 సంవత్సరం నుంచి తెలుసున్నప్పటికి, దీనిని ఒక క్రమబద్ధమైన కార్యక్రమంగా మొదట మద్రాసు రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ కార్యక్రమాలకు అమెరికాకు చెందిన "కేర్" సంస్థ, ప్రపంచ శిశు సంక్షేమ సంస్థ సహాయం చేస్తున్నాయి.

పరిశ్రమలలో అధికోత్పత్తి సాధన

శ్రీ హుమయూన్ కబీర్ సూచన

కోయంబత్తూరు, జులై 7 — పరిశ్రమలలో విరుద్ధ శక్తుల మధ్య సంఘర్షణ వల్ల చాలా నష్టం సంభవిస్తున్నదని, ఈ సంఘర్షణలను తొలగిస్తే ఉత్పత్తిని ఎక్కువ చేయవచ్చునని కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

పరిశ్రమలలో మానవ సంబంధాలను గురించిన నాలుగవ మహాసభకు ఆయన ప్రారంభోత్సవంచేస్తూ, కార్మికులు సంతృప్తి చెందితే ఉత్పత్తి అధికం కాగలదన్న విషయంతో పారిశ్రామికవేత్తలు ఏకీభవిస్తారన్నారు.

రాజకీయ రంగంలోకూడా ఈ సంఘర్షణను తొలగించడం అవసరమేనని ఆయన చెబుతూ, ఇందుకు ప్రజాస్వామ్యం ఉత్తమ సాధనమన్నారు.

పరిశ్రమలలోకూడా ప్రజాస్వామ్యం ఉంటే ఈ సంఘర్షణకు మూలకారణాలలో ఒకటి అంతరించగలదని శ్రీ కబీర్ తెలుపుతూ, అయితే ఇది ఎలా సాధ్యమో ప్రయోగం ద్వారా విదితం కాగలదన్నారు.

రంగూన్ యూనివర్సిటీ విద్యార్థులపై రక్షణ బలాల కాల్పులు

—పదిహేను మంది మరణం

రంగూన్, జులై 8—

హాస్టల్ విషయంలో కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా ప్రదర్శన జరుపుతున్న రంగూన్ యూనివర్సిటీ విద్యార్థులపై నిన్న సాయంత్రం రక్షణ బలాలు కాల్పులు జరపగా 15 మంది మరణించారు.

ఈ కాల్పులలో అయిదుగురు పోలీసులతో సహా 27 మంది గాయపడ్డారు. గాయపడ్డవారిని ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో 12 మంది పరిస్థితి తీవ్రంగా వున్నట్టు తెలుస్తున్నది.

యూనివర్సిటీ రెక్టార్ ఖానును ఆవదవి నుంచి తొలగించాలని నినాదాలుచేస్తు హాస్టల్ విద్యార్థులు శుక్రవారం హాస్టల్ ఆవరణలో ప్రదర్శనలు జరిపారు.

నిన్నసాయంత్రం విద్యార్థులు యూనివర్శిటీ ఆవరణలో సమావేశమై, ఆ తరువాత ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంలో స్పెషల్ బ్రాంచి ఆఫీసర్లు కొంత మంది విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

విద్యార్థి నాయకుల అరెస్టు వార్త వ్యాపింపగానే, పోలీసు కస్టడీ నుంచి తమ నాయకులను తప్పించడానికి విద్యార్థులు వచ్చారు.

అంతట రక్షణ బలాలు అల్లరులను తొలగించడానికి అక్కడకు వెళ్ళారు.

కొంతమంది విద్యార్థినులు కూడా ప్రదర్శనలో కలిసారు. అక్కడ నిలబడి వున్న పోలీసులపై చాలామంది విద్యార్థులు రాళ్ళు, ఇటికలు విసరడం ప్రారంభించారు.

విద్రోహచర్యలు ఎక్కువకావడం ప్రారంభంగా ప్రదర్శకులను చెదర కొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. విద్యార్థులు కొంతసేపు పారిపోయి, తిరిగి అక్కడకు వచ్చి పోలీస్ వాన్‌లకు నష్టాన్ని కలిగించారట.

పశ్చిమ ఇరియన్‌లో మరిరెండుపట్టణాలు

ఇండొనీసియా దళాల వైవసం

జకర్తా, జులై 8—పశ్చిమ ఇరియన్‌లోని ఆటిన్‌జో, అయిపల్ పట్టణాలను ఇండొనీసియా దళాలు వశపరచుకొన్నవని అంటారా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఇటీవల ఇండొనీసియన్ గెరిల్లా దళాలు దిగిన మెరూక్ ప్రాంతాన్ని రక్షించడానికి 500 మంది ధచ్చి సైనికులను తరలించారని తెలియవచ్చింది. డచ్చివారు ఈ ప్రాంతంలో భూవిధ్వంసక విధానాన్ని ప్రారంభించారని జకర్తా వర్గాలు అంటున్నాయి.

మట్టిపెల్లలు విరిగి నూరుమంది మృతి

జపాన్‌లో దుస్సంఘటన

టోక్యో, జులై 8—జపాన్‌లోని దక్షిణ ప్రాంతపు దీవి అయిన కియూషూలో నేడు భారీవర్షాల ఫలితంగా మట్టిపెల్లలు విరిగి పడగా 70 మంది మరణించారు.

కియూషూకు వాయువ్యంగా వున్న తారామాచీలోకూడా మట్టిపెల్లలు విరిగిపడి 30 మంది చనిపోయారు. ఆ ప్రాంతంలో ఆకస్మాత్తుగా సంభవించిన వరదలలో తొమ్మిది యిళ్ళు కొట్టుకొని పోయినవని, 15 మంది వ్యక్తులు కూడా కొట్టుకొనిపోయారని తెలుస్తున్నది.

జపాన్‌లోని మరికొన్ని పట్టణాలలో కూడా వరదలు సంభవించినవి.

సమితి సభ్యత్వానికి బురుండీ దరఖాస్తు

ఐక్యరాజ్య సమితి, జులై 8— కొత్తగా స్వతంత్ర దేశంగా అవతరించిన బురుండీ సమితి సభ్యత్వానికి అధికారపూర్వకంగా దరఖాస్తు పెట్టినట్టు ఇక్కడ ప్రకటించారు.

సమితిలో సభ్యత్వం లభించే రోజునుంచి సమితి ప్రణాళిక వల్ల ఏర్పడే బాధ్యతలను తామనస్సారంగా నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి ఊ థాంట్‌కు పంపిన సందేశంలో బురిండీ ప్రధాని హామీ ఇచ్చారు.

రువాండా, బురుండీలు ఏప్రిల్ ఒకటవ తేదీన స్వతంత్రదేశాలుగా అవతరించాయి.

సమితి సభ్యత్వంకోసం రువాండా ఇదివరకే దరఖాస్తు పెట్టుకొంది. ఈ రెండు దేశాల దరఖాస్తులను బహుశా ఆగస్టులో భద్రతా సంఘానికి సమర్పించడం జరగవచ్చు.

బెన్‌బెల్లా జెనీవా పయనం

కయిరో, జులై 8— అల్జీరియా నాయకత్వంలో ఏర్పడిన విభేదాలపై తాత్కాలిక ప్రభుత్వం మంత్రులుఇద్దరితో తర్చలు జరపడానికి రాబర్ట్ డెర్చేనిమిత్తం శ్రీ మహమ్మద్ బెన్‌బెల్లా నేడు జెనీవా వెళ్ళారు.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వంలోని మంత్రులయిన మహమ్మద్ యాజిద్, రాబహ్ బిటాట్‌లుకూడా మొరాకో వచ్చే నిమిత్తం అల్జీర్‌నుంచి పయనమయ్యారు.

శ్రీ బెన్‌బెల్లాతో వీరిరువురికీ చిరకాలం నుంచి మైత్రివుంది. అందువల్లనే వర్చలకు వారిని ఎన్నుకొన్నట్టు తెలుస్తున్నది.

టెక్సాస్‌లో విమాన ప్రమాదం

అమారిల్లో, టెక్సాస్, జులై 8—నేడిక్కడ నుంచి బయల్దేరిన విమానం ఒకటి విమానాశ్రయానికి కొలది దూరంలోనే కూలి కాలిపోయింది. విమానంలోని వారందరూ ప్రతికి బయటపడినారని పోలీసులు తెలియజేశారు.

డార్జిలింగ్‌లో చైనీయుని అరెస్టు

డార్జిలింగ్, జులై 8— భారతీయ భూభాగాన్ని చైనాప్రాంతంగా చూపించే దేశపటాలు, పుస్తకాలు కలిగివున్న డార్జిలింగ్‌లోని చైనీయుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీమూచుంగ్‌ను పోలీసులు గత శుక్రవారంనాడు అరెస్టుచేశారు.

పెత్తందారు

"ఛాఛా - ఛీఛీ"

చిన్నతరహా పరిశ్రమదారులు

చిన్నపరిశ్రమల సేవా సంస్థ

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము
79, అజామ్‌బాద్, హైదరాబాద్—20 వారిని

* సాంకేతిక సహాయానికి
* ఆర్థికసంబంధమైన భోగట్టాకి
* ప్రభుత్వము కొనే వస్తువులను గురించిన వివరాలకి
* పారిశ్రామిక నిర్వహణ, బ్లూ ప్రింట్ రీడింగ్‌లో తర్ఫీదుకి

సంప్రదించండి

ఈ క్రింది కేంద్రాలుకూడా మీ సేవకు సిద్ధముగా వున్నాయి

* "ఎక్స్టెన్షన్ సెంటర్" A-1, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్-18.
  సాంకేతిక సలహాలకు, ప్రోటోటైప్ డెవలప్‌మెంట్, డైస్, జిగ్స్ & పిక్చర్ల తయారీకి; హీట్ ట్రీట్‌మెంట్, మరియు ఎలెక్ట్రోప్లేటింగ్‌కి; జనరల్ మెషీన్ షాపువనికి; మెషీన్‌షాప్ హీట్ ట్రీట్‌మెంట్ మరియు ఎలెక్ట్రోప్లేటింగ్ తర్ఫీదుకి.
* "ఎక్స్టెన్షన్ సెంటర్" B-2 ఇండస్ట్రియల్ ఎస్టేట్, విజయవాడ.
  సాంకేతిక సహాయానికి, జనరల్ ఇంజినీరింగ్ జాబ్ వర్క్స్‌కి, ప్రోటోటైప్ డెవలప్‌మెంటుకి, ఫౌండ్రీ పనికి, మరియు మెషీన్‌షాపులోను, ఫౌండ్రీలోను తర్ఫీదుకి.
* "ఎక్స్టెన్షన్ సెంటర్" పాలకొల్లు.
  గాజుపూసల పరిశ్రమకు సంబంధించిన సమస్యలకు.

DA 62/209

తెనాలిలో కొత్త మిడిల్ స్కూల్ ఏర్పాటు

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ చే ప్రారంభోత్సవం

తెనాలి, జులై 9— తెనాలి (మోరీస్‌పేట) లోని మునిసిపల్ మాధ్యమిక పాఠశాలకు ఈ నెల ఆరవతేదీన విద్యాశాఖ ప్రాంతీయ డెప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ చౌదరి అధ్యక్షత వహించారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ తవ్వా శ్రీరాములు అతిథులకు స్వాగతం చెప్పారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. శరదాచారి కూడా ప్రసంగించారు. పురపాలక సంఘ సభ్యులు డాక్టర్ చంద్రమౌళి సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్ శ్రీ నరసింహస్వామి తెంచి మేజిస్ట్రేట్ శ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డి, పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు సూర్యదేవర లక్ష్మీనారాయణ, వడాల కోటయ్యనాయుడు గారలు ప్రసంగించారు.

శ్రీ వై. నాగేశ్వరశర్మ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

నిజామాబాద్‌లో జూదం కేసులు పెరుగుదల

నిజామాబాద్, జులై 9— నిజామాబాదులో జూదం కేసులు ఎక్కువవుతున్నవి. చుట్టుపట్ల గ్రామాలనుంచి వ్యాపారం నిమిత్తం ఇక్కడికి వచ్చి, జూదగృహాలలో చేరి అనేకమంది తాము తెచ్చిన డబ్బునంతా పోగొట్టుకుంటున్నారు.

ఈ మధ్య ఒక వ్యక్తి పేకాటలో తాను ధాన్యం అమ్మిన సైకం మొత్తం పోగొట్టుకొని, ఇంటివారికి తన మొఖం చూపించలేక ఆత్మహత్య చేసుకొన్నట్టుకూడా తెలిసింది.

పల్లెటూళ్ళనుంచి ఇక్కడికి వచ్చే రైతులను, ఆ మాయక పారిశ్రామికులను, త్రోవలో కొందరు దక్షత ఆటగాళ్ళు చేరి, మోసగించి డబ్బు కాజేస్తున్నారు.

భీమవరంలో పాలకత్తీ నేరానికి శిక్షలు

భీమవరం, జులై 9— గత వారంలో స్థానిక అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేటు శ్రీ సి. సుబ్బారెడ్డి చినమిల్లి కృష్ణమూర్తి, మడేబాజీ, బోయిన వీరాస్వామి, చిటికిన కోటేశ్వరరావు, దొక్కు సూరన్న, సూరిరెడ్డి నింహాచలం, చింతా బొజ్జయ్య అనుబంధాలు నీళ్ళకలిపి పాలను అమ్మినారన్న నేరంపై ఆహారకల్తీ నిరోధక చట్టం క్రింద ఒక్కొక్కరికి రు. 185 రూపాయలు నుంచి 350 రూపాయల వరకు జరిమానా విధించారు. మరొక ముద్దాయి రహీంబాష్‌కు ఆరునెలలు కఠిన శిక్ష విధించారు. వీరివద్దనున్న కత్తిపాలను స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉమామహేశ్వరరావు పట్టుకున్నారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 9—

విజయవాడలో :

బంగారం పాట్లా (10 గ్రాములు)	127-00
.. మూసా	126-50
వవరన్	100-50
వెండి 1 కి॥ గ్రా॥	213-00
.. 10 గ్రా॥	2-20
మద్రాసులో : బంగారం రెడీ	129-50
ఫార్వర్డ్	127-25
వవరన్	99-50
వెండి 1 కి॥ గ్రా॥	218-50
వెండి 10 గ్రా॥	2-25
కలకత్తాలో : వెండి రెడీ	214-90
వెండి ఫార్వర్డ్	214-90
వవరన్	100-00
బొంబాయిలో : బంగారం రెడీ	126-70
ఫార్వర్డ్	125-30
వవరన్	97 75
వెండి రెడీ	215-65
ఫార్వర్డ్	216-40

బొంబాయి మార్కెట్

అమదం	163-75
పేరుశనగ	221 00
అవిసెగింజలు	39 01
వత్తిగింజలు	107-50

కొబ్బరికాయ ధరలు

విజయవాడలో : కొత్తవి వెయ్యి	170-00
పండువి ..	192-00
అమలాపురంలో : కొత్తవి వెయ్యి	145-00
పండువి ..	170-00
రాజమండ్రిలో	రు. 180-00
పాలకొల్లులో	రు. 180-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1000 కి)	రు. 275-00
గండేరా చిన్నకాయ	రు. 230-00
గటగటా ..	రు. 264-00

గోతాముల ధరలు

గోతాములు 100 కి : డి.డబ్ల్యు.	138 50
ఫార్వర్డ్ జులై	116 50
భారవంచులు 10 కి :	116-50

నందివెలుగులో గ్రామసహాయక శిక్షణ శిబిరం

తెనాలి, జులై 9—తెనాలి తాలూకా నందివెలుగులో కూచిపూడి పంచాయితీ సమితివారి ఆధ్వర్యాన గ్రామసహాయక శిక్షణ శిబిరం నిర్వహింపబడింది.

జూన్ 28 వ తేదీన పంచాయితీ సమితి సభ్యులైన శ్రీ వెలివెల వెంకట్రామయ్య జాతీయ తెంచాను ప్రతిష్ఠించటతో కార్యక్రమం ప్రారంభమైంది. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మిక్కిలినేని భగవంతరావు ప్రారంభోపన్యాసములో ప్రజలు - ఉద్యోగులు మధ్య సామరస్యాన్ని గురించి వివరించారు.

శ్రీ కె. సుబ్రహ్మణ్యశాస్త్రి (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) పంచాయతీ సమితి సిబ్బంది వారి బాధ్యతలు, శిబిరములు - వాటి ఉద్దేశ్యములను వివరించారు. సాయంత్రం శ్రీ కళ్యాణం అప్పారావుగారి అధ్యక్షతన జరిగిన సభలో బ్లాక్ వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కె. వి. అప్పయ్యశాస్త్రి ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియచేశారు.

మదనూరు బ్లాక్ పశుపోషణ విస్తరణాధికారి శ్రీ వి. దేశపతిరావు పశుపోషణ, కోళ్ళ పెంపకం వ్యాధులు-వాటి నివారణల గురించి తెలియజేశారు. సాయంత్రం కార్యక్రమంలో శ్రీ పాలడుగు రామకృష్ణయ్య ఖాదీపరిశ్రమ గురించి మాట్లాడారు.

30వ తేదీన 'శ్రమదాన' కార్యక్రమం జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వరరావు కూడా శ్రమదానం కార్యక్రమములో పాల్గొన్నారు. సాయంత్రం కార్యక్రమములో పంచాయతీ విస్తరణాధికారి శ్రీ వెంకటేశ్వర్లు పంచాయతీల విధులను వివరించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కళ్యాణం అప్పారావు వందన సమర్పణ గావించారు.

రాత్రి వినోద ప్రదర్శనములు, నాటికలు మొదలగునవి ప్రదర్శింపబడినవి శ్రీ కల్లూరి రామచంద్రరావు బహూకరించిన బహుమతులను పంచాయితీ అధ్యక్షులు శ్రీ కళ్యాణం అప్పారావు ఉత్తమ నటీనటులకు అందజేశారు.

శ్రీ వి. వెంకటేశ్వరావు(వి.యల్.డబ్ల్యు) శిబిర నిర్వహణకు తోడ్పడిన వారందరికీ వందన సమర్పణ తో శిబిరము జయప్రదముగా ముగించబడినది.

శిబిరములో పాల్గొన్న 55 మంది గ్రామ సహాయకులకు పంచాయతీ సమితి అధ్యక్షులే సర్టిఫికెట్స్ ఇవ్వబడినవి.

భూమి శిస్తు పెంపుదల బిల్లు

ఉపసంహరించాలని తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు సంఘం విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, జులై 9—రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూమిశిస్తు హెచ్చింపు బిల్లును ఉపసంహరించాలని తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు సంఘం ఈ నెల రెండవ తేదీన ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ఎర్రకాల్వ వరద నివారణ, ఇరిగేషన్ పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని మరొక తీర్మానంలో అభ్యర్థించారు. శ్రీ వి. దానిరెడ్డి అధ్యక్షత వహించారు.

అంతకు ముందు డాక్టర్ వి. సి. రామ్, పురుషోత్తమదాస్‌టాండన్‌ల మృతికి సంతాప తీర్మానంచేశారు.

దేశీయవైద్య విధానాల ప్రత్యేకాధికారి పర్యటన

విజయవాడ, జులై 9— ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య విధానముల ప్రత్యేకాధికారి శ్రీరాయ్ రామచంద్రిఆస్థాన గుంటూరు, కృష్ణాజిల్లాలోని ఆయుర్వేద కాలేజీలు, గ్రామ వైద్యశాలలు, ప్రత్యేక ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థలు పరిశీలించారు.

జూన్ 25 వ తేదీన ఆయన ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యాలయానికి వచ్చారు. మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ వారికి స్వాగతమిచ్చి, మహామండలి తరపున ఒక మెమొరాండం సమర్పించారు. ఆ మెమొరాండంలో ప్రభుత్వం ఏర్పరచియున్న ఆంధ్ర, తెలంగాణా బోర్డులను ఏకముచేసి ఆంధ్రప్రదేశ్ బోర్డుగా రూపొందించుటకు రక్షణ చర్యలు తీసుకొనవలసినదని, జూన్ 6 వ తేదీతో అంతమైన ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పాలకవర్గానికి ఎన్నికలజరుపునంతవరకు పొడిగించునట్లును, ఆంధ్ర ఆయుర్వేదబోర్డు బడుపు పరీక్షలకు నిర్ణయించిన నిలబను పునర్నిర్మాణము చేయవలసిన ఆవశ్యకత కలదని, అది ప్రత్యేక కమిటి బోర్డు అభిప్రాయములో నేగాక దేశములోని ప్రముఖస్థానమైన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలిలో జరుపవలెనని కోరారు.

డాక్టరు లక్ష్మీపతిగారి మృతికారణముగా ఏర్పడిన బోర్డు అధ్యక్షపదవిని పూరించుటలో మహామండలి అభిప్రాయమును తీసుకొనవలెనని కోరారు.

గుంటూరు పర్యటనలో జిల్లాలోని ఆయుర్వేద ఆరోగ్య కేంద్ర నిర్వాహకులు విజ్ఞప్తిని సమర్పించి, కేంద్రముల అర్థిక సౌష్ఠవమును గమనించి బోర్డువారలనికూడా కోరారు.



విజయవాడ - బందరు బ్రాడ్‌గేజి రైలుమార్గం ప్రారంభోత్సవంలో సభాధ్యక్షులు శ్రీ ఎమ్ ఆర్. అప్పారావు ఉపన్యసిస్తున్న దృశ్యం. వేదికపై కేంద్రమంత్రి సర్దార్ స్వర్ణసింగ్, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావుగార్లను చూడవచ్చు

"శిస్తు పెంచడం అసమంజసం"

వడిశలేరు సభలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజానగరం, జులై 9— తూర్పుగోదావరి జిల్లా రంగంపేట పంచాయతీసమితికి చెందిన వడిశలేరులో, జూన్ 28 వ తేదీన శ్రీ ఏలూరి బ్రహ్మంగారి అధ్యక్షతన రైతుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో వడిశలేరు కార్మికాభ్యుదయ సంఘాధ్యక్షులు శ్రీ చావ వెంకట్రాజు ప్రసంగిస్తూ, ఇప్పటికే శిస్తులు కట్టలేక సతమతమవుతున్న రైతులపై, నూటికి నూరుపాళ్ళు భూమిశిస్తు భారాన్ని పెంచుతూ ప్రభుత్వం చేయనున్నశాసనం ప్రజాస్వామిక విధానాన్ని రైతుశ్రేయస్సును వ్యతిరేకించేది కాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశంలో రైతుకుటుంబాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ విషయంలో తగిన నిర్ణయాన్ని తీసుకొని, ఈ అధిక శిస్తు భారాన్ని తగ్గించాలని ఆయన అన్నారు.

శ్రీయుతులు ఉప్పలపాటి బుల్లెబ్బాయి, మన్యం సుబ్బారావు ప్రభృతులు మాట్లాడుతూ ఇప్పుడు ప్రభుత్వం భూమిశిస్తును పెంచదలచినట్టు చేసిన ప్రకటనవల్ల, ఆంధ్ర రైతాంగంలో కలిగిన సంతలనాన్ని దృష్టిలోవుంచుకొని, ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొనాలని అన్నారు.

ఇందుర్తి సభలో నిరసన

ఇందుర్తి, జులై 9— యువకమండలి ఆధ్వర్యాన ఇందుర్తిలో జూన్ 28వ తేదీన భూమిశిస్తు హెచ్చింపువల్ల నిరసన తెలియజేస్తూ బహిరంగసమావేశం జరిగినది.

ఈ సమావేశానికి అనేకమంది రైతులు హాజరయ్యారు.

ఈ సమావేశానికి స్థానికి యువకమండలి అధ్యక్షులు శ్రీ యం. మనోహరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పి. రామచంద్రారెడ్డి మాటాడుతూ ఈ హెచ్చింపు పేద ప్రజానీకముపై ఎక్కువ భారాన్ని వేయగలదని అన్నారు. శ్రీయుతులు యం. లక్ష్మారెడ్డి (సర్‌పంచ్) సి. రాజారెడ్డి. పి. గోపాల్‌రెడ్డి. డి. జగన్నాథచారి తదితరులు మాట్లాడారు.

శ్రీ యం. మనోహరరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో ఈ బిల్లు నుంచి నెలకట్టకమిటికి నివేదించినంతమాత్రాన సరిపోదని, బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలని అన్నారు.

భూమిశిస్తు పెంపుదలపట్ల ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ సభలో ఒక తీర్మానం ఆమోదింపబడింది.

సంస్కృత పరీక్షలు

చిత్తూరు, జులై 9— సంస్కృత భాషా ప్రచారిణీ సభ (చిత్తూరు) వారిచే జరుపబడు శుభకృత్ సంవత్సర పరీక్షలు వచ్చే సెప్టెంబరు ఒకటి, రెండు తేదీలలో జరుగుతాయని పరీక్షాధికారి ప్రకటించారు

పరీక్షార్థులు తమ ఆవేదన పత్రమును, శుల్కమును జులై 20వ తేదీలోగా కార్యాలయానికి చేరునట్లు పంపాలి. తర్వాత 31వ తేదీ వరకు ప్రతి ఆవేదన పత్రమునకును 50 నయాపైసలు చొప్పునశుల్కముతో రాగల ఆవేదన పత్రములు మాత్రము అంగీకరింపబడతాయి.

కేంద్రము నపేక్షించువారు కేంద్రాభ్యర్థన పత్రమును కార్యాలయమునుంచి తెప్పించుకొని పూర్తిచేసి ఈ నెల 31వ తేదీలోగా పంపాలి.

జగ్గంపేట ప్రాంతంలో ప్రొహిబిషన్ దాడులు

జగ్గంపేట, జులై 9— తూర్పు గోదావరి జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ జగ్గంపేట ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటాచారి కలసి ఈనెల మూడవతేదీన గండేవల్లి సమీపాన 38 డబ్బాలు కాపుసారాయిపట్టుకున్నారు. ఆ సందర్భంలో సారాయి మోసుకునివస్తున్న వడిమండిని అరెస్టు చేశారు ఈ విషయంలో జగ్గంపేట రైతుకూలీ ప్రజా సహకార సేవాసంఘం" వారు సహకరించారు. ఇంత పెద్దమొత్తంగా సారాయి పట్టుకొనడం ఈ ప్రాంతములో ఇదే మొదటిసారి.

"రెంటచింతలలో కొత్త మిడిల్ స్కూల్ ప్రారంభం

భారతీయ సేవాసమాజం యాజమాన్యాన

రెంటచింతల, జులై 9 — భారతీయ సేవాసమాజం వారి యాజమాన్యాన రెంటచింతలలో ఈ సంవత్సరం నూతనముగా ఒక మిడిల్ స్కూలుకు ప్రారంభోత్సవం జరిగింది. జూను 22వ తేదీన క్లాసులు తెరవబడినవి. 1, 2, 3 ఫారములలో విద్యార్థులను చేర్చుకొనుచున్నారు.

చీరాల కాపురస్తుడు శ్రీ యెనిశెట్టి రంగనాయకులశ్రేష్ఠి ఈ పాఠశాలకు పదివేల రూపాయలు విరాళమిచ్చారు. సమాజము కమిటీవారు విరాళమిచ్చిన శ్రీ రంగనాయకుల శ్రేష్ఠిగారికి కృతజ్ఞతాభివందనములు తెలియచేశారు.

పాఠశాలకు శ్రీ శ్రేష్ఠిగారిపేరు పెట్టారు. అనేకమంది పురప్రముఖుల సమక్షంలో, ఘనాపాఠి బ్రహ్మశ్రీ కాశీపయ్యల విశ్వనాథం అవధానులగారిచే, వేదపఠనము జరిగింది. సమాజము అధ్యక్షులు శ్రీ పెరుమాళ్ళ శేషయ్య. మిడిల్‌స్కూలుకు వెయ్యిరూపాయలు విరాళమిచ్చారు. ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె ఆనందరామశర్మ ప్రభృతులు, ఉపన్యసించారు. పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టబడెను. శ్రీ యం. వి. రెడ్డి వందన సమర్పణ చేశారు.

నరసాయపాలెంలో మిడిల్ స్కూల్‌కు ప్రారంభోత్సవం

బాపట్ల, జులై 9— నరసాయపాలెంలో శ్రీ కె. చంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పడిన విద్యా సంఘం యాజమాన్యాన ఈ నెల రెండవ తేదీన మాధ్యమిక పాఠశాల ప్రారంభింపబడింది.

లోగడ పంచాయతీ సమితి ప్రాథమిక పాఠశాల ఉపయోగార్థము తన భూరి విరాళముతో శ్రీ వమిడి అంకమ్మగారు కట్టించి యిచ్చిన భవనంలో దీనిని ఏర్పాటు చేశారు.

ప్రారంభోత్సవ సభకు శ్రీ కె. చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. చెరుకూరు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. రామకృష్ణ సభను ప్రారంభించారు

సమితి విద్యా విస్తరణ శాఖాధికారి శ్రీ సి. హనుమంతరావు, సాంఘిక విద్యా నిర్వహణాధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావు మాట్లాడారు.

కమిటీ కన్వీనరు శ్రీ కె. పాపారావు పాఠశాల స్థాపనకు ప్రోత్సహించి, కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు.

శ్రీ కుటుంబరావు స్వదేశాగమనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, జులై 9— దివిసీమ వాస్తవ్యులు శ్రీ మండలి కుటుంబరావుగారు అమెరికాలో రెండు సంవత్సరాలు విద్య నభ్యసించి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో యం. ఏ. పట్టమును పొంది, టెక్సాస్ గౌరవ పాఠశాల సత్వమును, టెక్సాస్ నావీలో గౌరవ అడ్మిరల్‌గ, టెక్సాస్ గవర్నరు జేరియల్‌చే గౌరవింపబడి, స్వదేశానికి తిరిగివచ్చిన సందర్భములో మిత్రులు, బంధువులు వారికి ఘనమైన స్వాగతమిచ్చారు.

శ్రీ కుటుంబరావుగారి గౌరవార్థం అవనిగడ్డలో తేనీటివిందు ఏర్పాటు చేశారు. అవనిగడ్డ పంచాయితీ అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ స్వాగతం చెప్పారు. సభకు అవనిగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పక్కపట్ల బాబూరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోనేరు కుటుంబరావు, సింహాద్రి సత్యనారాయణ, సుబ్బారావు (పోస్టుమాస్టరు), డాక్టరు రామమోహనరావు గార్లు, శ్రీ కుటు బరావును ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ కుటు బరావు అమెరికాలో ప్రజల జీవన పద్ధతులు, వ్యవసాయము, విద్యా, ఎన్నికల విధానం వివరించారు. శ్రీ అన్నపరెడ్డి సత్యన్నారాయణ వందన సమర్పణ చేశారు.

విజయవాడ నియోజకవర్గంలో కె.ఎల్.రావుపర్యటన

విజయవాడ, జులై 9—లోకసభ అంతరాల సంఘం సభ్యులు, విజయవాడ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కె. ఎల్. రావు తమ నియోజకవర్గం పర్యటన సందర్భంలో ఈ నెల రెండవ తేదీన ఇక్కడకు వచ్చారు.

జగ్గయ్యపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ప్రసాద్ జగ్గయ్యపేటలో డాక్టర్ రావుకు ఒక విజ్ఞప్తినేస్తూ కృష్ణాజిల్లాలోని గంధాయ ఇనుపగిని ప్రత్యేకం లైనెన్సులు అన్యాయంగా తమ ఇష్టమొచ్చిన నలుగురు వ్యక్తులకు ఇచ్చారని, ఈ విషయంలో జోక్యం కలిగించుకొని న్యాయం కలిగించాలని అభ్యర్థించారు.

నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలలో నాగార్జునసాగర్ కింద చేర్చిన ఆయకట్టుకు తృతీయ ప్రణాళికా కాలంలో నీటి పారుదల లభ్యమయ్యేటట్టు చూడాలని కూడా డాక్టర్ రావుకు ఆయన విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రాంతాలలో సర్వే పని కొనసాగుతున్నదని, ప్రజల కోరిక మేరకు, లక్ష్య సాధనకు తాను అన్ని విధాలా కృషి చేయగలనని డాక్టర్ రావు హామీ ఇచ్చారు.

జగ్గయ్యపేటలో రాష్ట్రప్రభుత్వం సబ్ ట్రెజరీని వెంటనే ప్రారంభించడానికి కృషి చేయాలని జగ్గయ్యపేట వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ జి. నాగేశ్వరరావు కోరారు.

ఇంకా అనేక మంది డాక్టర్ రావుకు పలు విజ్ఞప్తులు చేశారు.

బొడ్డపాడి డైవర్షన్ ఛానల్ డాక్టర్ రావు పరిశీలించారు.

నాగార్జునసాగర్‌లోయ కాల్వ త్రవ్వకం విషయంలో ఆయన అధికారులతో సంప్రతింపులు జరిపారు.

నందిగామ సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. సుబ్బారావు ఇతర నందిగామ కాంగ్రెసు నాయకులను కలుసుకొని ఆ ప్రాంత ప్రజల ఇబ్బందులను, వాటి పరిష్కారాన్ని గురించి డాక్టర్ రావు చర్చలు జరిపారు.

పరిటాలలో ఆయన పరిటాల చెరువును పరిశీలించారు. జిల్లా మెట్ట ప్రాంతాల అభివృద్ధికి తగిన కృషి చేయగలనని ఆయన హామీ నిచ్చారు.

అత్తివరం గ్రామంలో స్త్రీ హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జులై 9-వెంకటగిరి తాలూకా అత్తివరం గ్రామానికి చెందిన ఎల్లమ్మ వుల్లమ్మ అనే హరిజన స్త్రీని అదే గ్రామానికి చెందిన కుక్కా గంగయ్య అనే హరిజనుడు మొన్న కత్తితో పొడిచి చంపినట్లు తెలుస్తున్నది.

గ్రామానికి సమీపంలో వున్న అడవి నుంచి కత్తెలతో ఇంటికి తిరిగి వస్తుండగా ఈ వ్యక్తి రొమ్ముమీద, కడుపులోను కత్తితో పొడిచాడని ఆమె మరణించినదని తెలుస్తున్నది. పోలీసులు పోలీసు లు దర్యాప్తు చేస్తున్నారు.

480 జింజర్ బీర్ సీసాలు

నెల్లూరు పోలీసులచే స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జులై 9— ఈ నెల మూడవ తేదీన నెల్లూరు పోలీసులు ఇక్కడి నుంచి మద్రాసు వైపు వెడుతున్న ఒక కారులో నుంచి 480 జింజర్ బీర్ సీసాలు స్వాధీనం చేసుకున్నారు. సుమారు మూడు వేల రూపాయలు ఖరీదు చేసే ఈ జింజర్ బీర్ సీసాలను గోనెసంచులలో కట్టి కారులో వేసికొని పోతుండగా పోలీసులు పట్టుకున్నారు పోలీసులు కారును స్వాధీనం చేసికొని అందులో వున్న ఆర్. కృష్ణన్, ఎం. గోవిందస్వామి, కె. కృష్ణన్ లను అరెస్టుచేశారు.

దేవాలయ భూములకు సేంద్రియ వ్యవసాయం

సంబంధాల పద్ధతిని దుసహాయింపాలని దేవస్థానాల ప్రతినిధులు ఈ నెల 6 వ తేదీన కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేశారు.

అవనిగడ్డ నాట్యమండలి

కొత్త కార్యవర్గం ఎన్నిక

అవనిగడ్డ, జులై 9— అవనిగడ్డ యువకమండలి ఆధ్వర్యాన శ్రీగద్దె వెంకట సత్యనారాయణ అధ్యక్షతన గతనెల 25వ తేదీన శ్రీ రాజశేఖర నాట్యమండలి సర్వ సభ్య సమావేశం జరిగినది యువకమండలి అధ్యక్షులైన శ్రీ పర్చూరి ఉమామహేశ్వరరావు, డాక్టర్ గొల్లి రామమోహనరావు, సభాధ్యక్షులు, శ్రీ గద్దె వెంకట సత్యనారాయణ నాటక సమాజ పురోభివృద్ధిని గురించి వివరించారు.

యువకమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ నైకం సూర్యవరప్రసాదరావు వచన సమర్పణ చేశారు. ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ గద్దె వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ గొల్లి రామమోహనరావు. ప్రధాన కార్యదర్శి: శ్రీ మురాల నరసింహారావు, సహాయ కార్యదర్శి: శ్రీ రాజనాల ద్వారకావాసు, కోశాధికారి: శ్రీ బట్టు నాగమల్లి వెంకటేశ్వరరావు: డైరెక్టర్లు: శ్రీయుతులు పర్చూరి ఉమామహేశ్వరరావు, నైకం సూర్యవర ప్రసాదరావు, కాశీ రాధాకృష్ణమూర్తి. దీని కౌరాబాలు: ట్రూప్ ఆర్గనైజర్: శ్రీ చూర్గపూరి సుబ్బారావు. కార్యవర్గసభ్యులు: శ్రీయుతులు సూరగాని బసవయ్య, కమ్మిలి కృష్ణమూర్తి, పిలుపాటి శివరామకృష్ణమూర్తి, అన్నవరెడ్డి వెంకటేశ్వర్లు, వడ్లమూడి నాగేంద్రరావు, బొప్పన రామారావు

శ్రీ సంజీవయ్య ఎన్నికకు విజయవాడలో హర్షం

విజయవాడ, జులై 9— అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ దామోదరం సంజీవయ్య ఎన్నిక కావడంపై స్థానిక సహజ శిల్ప కవితా కళాకేంద్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మందరపు కాసులు ఒక హర్ష ప్రకటన చేశారు.

శ్రీ సంజీవయ్య రాజాజీ, ప్రకాశం, సంజీవరెడ్డి మంత్రివర్గాలలో సభ్యునిగను కొంతకాలం ముఖ్యమంత్రిగను కడు సమర్థవంతంగా, నిస్వార్థంగా తమ కృషిని నెరవేర్చారని, ఆ అనుభవం, పరిపాలనా దక్షత, క్రమశిక్షణలతో ఈ పదవిని సమర్థవంతంగ నడుపగలరని ఆ ప్రకటనలో వివరించారు.

ఒక హరిజనుడు కాంగ్రెసు అధ్యక్షుడు కావడంతో గాంధి మహాత్ముని కలలు ఫలించాయనికూడా ఆయన అన్నారు.

భూమిశిస్తు హెచ్చింపాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు నిరసన తెలియవలసిందిగా రాష్ట్రప్రజలకు బీహార్ స్వతంత్రపార్టీ ఒక విజ్ఞప్తి చేసినట్టు పాట్నా వార్త.

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుని ఎన్నిక వివాదం

మాజీ అధ్యక్షునిపై క్రమశిక్షణ చర్య కోరుతూ పి. సి. సి. అధ్యక్షునికి లేఖ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జులై 9—నెల్లూరు జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్. చెంచు రామనాయుడు పై క్రమశిక్షణ చర్యను తీసుకొనవలసిందిగా కోరుతూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి, కొంతమంది కాంగ్రెసు వాదులు పిటిషన్ పెట్టినట్టు మొన్న ఇక్కడ తెలియవచ్చింది.

ఇటీవల జరిగిన జిల్లా పరిషత్తు అధ్యక్షుని ఎన్నిక చెల్లనేరదని మాజీ అధ్యక్షులు శ్రీ చెంచు రామానాయుడు ఇదివరకే ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు.

కాంగ్రెసువాదులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అందజేసిన పిటిషన్‌లో ఈ క్రింది విధంగా తెలియజేశారు.

"జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా శ్రీ ఎన్. చంద్రశేఖర రెడ్డిని కాంగ్రెసు అభ్యర్థిగా నిలుపమిస్తూ, పార్టీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి శ్రీ చెంచు రామానాయుడుకూడ బద్ధుడై వుండవలెను. పార్టీ సభ్యుడుగా ఆయన ఈ ఎన్నికపై వివాదాన్ని లేవదీసి కోర్టుకు వెళ్ళారని మేము భావిస్తున్నాము. అందుచేత శ్రీ చెంచురామానాయుడుపై క్రమశిక్షణ చర్యను తీసుకొనవలసిందిగా కోరుతున్నాము"

జవహర్ గ్రంథాలయం నూతన కార్యవర్గ ఎన్నిక

ఇందుర్తి, జులై 9—స్థానిక జవహర్ గ్రంథాలయం, అధ్యక్షుడు శ్రీ డి. జగన్నాథాచారి రాజీనామా ఇవ్వడంవల్ల తిరిగి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు :

అధ్యక్షుడు : శ్రీ యం. మనోహరరెడ్డి, ఉపాధ్యక్షుడు : శ్రీ పి. రామచంద్రారెడ్డి, కార్యదర్శి : పి. గోపాలరెడ్డి, సహాయ కార్యదర్శి : శ్రీ డి. జగన్నాథాచారి, కోశాధికారి : శ్రీ యం. రాజమల్లు.

బందరు, జులై 9— గుడివాడ ప్రముఖ న్యాయవాది శ్రీ బొప్పన సత్యనారాయణ మృతికి బందరు రోటరీ క్లబ్‌వారు తమ సానుభూతిని వ్యక్తంచేశారు.

సమావేశానికి శ్రీ ఆర్. టి ఎర్. నరసింహమూర్తి అధ్యక్షత వహించారు, శ్రీ టి. వెంకట్రావు శ్రీ సత్యనారాయణ, గుణగణాలను ప్రస్తుతించారు సభ్యులంతా ఒక నిమిషంపాటు మౌనంగా నిలబడ్డారు. ఆయన గౌరవార్థం ఇతర కార్యక్రమాలను చేపట్టకుండా సమావేశాన్ని వాయిదా వేశారు.

తంతి తపాలా శాఖ ఆంధ్ర సర్కిల్

మెకానిక్స్‌గా నియమింపబడుటకు "యోగ్యతగల అభ్యర్థులు", "అప్రెంటిస్" లను రిక్రూటు చేసికొనుటకు పోటీ పరీక్ష 1962 అక్టోబర్ నెలలో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ మరియు విశాఖపట్నం కేంద్రాలలో జరుగుతుంది. సుమారు ఖాళీ వున్న స్థానాలు 97. వాటిలో 24 షెడ్యూల్డు కులాలకు చెందిన అభ్యర్థులకు, 10 షెడ్యూల్డు జాతులకు చెందిన వారికి రేజర్వు చేయబడినవి.

"యోగ్యతగల అభ్యర్థులు" గా (క్వాలిఫైడ్ టేడిమేన్) నిర్ణయిం

"త్వరలోనే రాయలసీమకు శాశ్వతంగా క్షామవిముక్తి"

ప్రభుత్వ పథకాలను విశదీకరిస్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారి ప్రకటన

తుంగభద్ర ఎగువకాల్వ, కళ్యాణి రిజర్వాయర్, పులివెందుల ప్రాజెక్టులు మూడవ ప్రణాళికలో పూర్తి కాగలవట

హైదరాబాద్, జులై 9—

రాయలసీమలో శాశ్వతంగా క్షామనివారణకు ప్రభుత్వం పెక్కు చర్యలు గైకొన్నదని, ఈ చర్యలు త్వరలో సత్ఫలితాల నివ్వగలవని రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి గత రాత్రి ఆలిండియా రేడియో హైదరాబాద్ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

శ్రీ రామచంద్రారెడ్డిగారి ప్రసంగం పాఠ మిది:

"రాయలేలిన సీమ రతనాల సీమరా" అంటూ మన కవులు గర్వంగా గానం చేస్తూ వుంటారు. రాయలసీమ అనగానే ఆనాటి శ్రీకృష్ణదేవరాయల పరిపాలనా సామర్థ్యం, ఆ ప్రభువు కళలపట్ల చూపిన ఆదరణ, ఆనాటి ప్రజల సుఖజీవన సౌందర్యం అన్నీ ఒక్కమారు చటుక్కున స్ఫురణకు వస్తాయి. ఆంధ్ర సారస్వతానికి మూలస్థంభాలైన అష్టదిగ్గజాలు మనకండ్ల ఎదుట ప్రత్యక్ష మవుతారు. ఆంధ్రుల చరిత్రకు వన్నెతెచ్చిన ఆ బంగారుకాలంలోకి ఒక క్షణం వెళ్ళి మన పూర్వ ఔన్నత్యానికి మనమేమురిసిపోతాము. కావ్యం ఒక దివి రసానుభూతి పొందిన పాఠకునివలె మరుక్షణమే మనకు లౌకిక స్మృతి కలుగుతుంది. ఇప్పటి మన రాయలసీమ-మన అనంతపురం, కడప, కర్నూలు చిత్తూరు జిల్లాలు కనిపిస్తాయి. మనకు బాగా పరిచయములైన కొండలు, గుట్టలు, రాళ్ళు, నాలుగు చినుకులకోసం నాలుగు వెలలుగా ఎదురుచూస్తున్న ఎర్రమట్టి పొలాలు, బిక్కమొగాలతో ఆకాశంవేపు చూస్తున్న పేద రైతులు! ఇవీ నేటి రాయలసీమ దృశ్యాలు.

నేటి రాయలసీమలో క్షామదేవత విలిస్తే పలుకుతుంది. ఏమేటి కామేదు, ఈ సంవత్సరం ఎలా గడుస్తుందా అని రైతులు భయపడుతుంటారు. ఏఏ చర్యలు తీసుకుని ప్రజలను కొంతలో కొంత ఆదుకోవాలా అని ప్రభుత్వం ఆలోచిస్తుంటుంది. వర్షాభావంవల్ల ఏదోఒక ప్రాంతంలో మెట్టపంటలు దెబ్బతింటూనే ఉంటాయి. మరి దీనికి పరిష్కారమేమిటి? ఎల్లకాలం ఈ విధంగా రాయలసీమవాసులు ఇబ్బంది పడుతూ ఉండవలసిందేనా? అంటే, అవసరంలేదు. ఒక వైపు నుంచి నరుక్కు వస్తున్నాము. సమస్యకు పూర్తి పరిష్కారం, శాశ్వత పరిష్కారం క్రమేణా గాని సాధ్యం కాదు. ప్రణాళికలు ప్రారంభమైన నాటినుంచి ముఖ్యంగా ద్వితీయ,తృతీయ ప్రణాళికలలో చిన్న తరహా, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంలో రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. రాయలసీమను ఇప్పటికంటె భాగ్యవంతమైన ప్రాంతంగా రూపొందించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నది.

పథకాల అమలు

అలాగే మనం వేసే పథకాలు అమలు పరచుకొనడానికి, వాటి ఫలితాలు అనుభవించడానికి కొంతకాలం వ్యవధి అవసరం. ఉదాహరణకు, తుంగభద్రప్రాజెక్టు, కె. సి. కాల్వ పథకం వనులు రెండవ పంచవర్ష ప్రణాళికల్లో జరిగాయి. మిగిలిన భాగంపని మూడవ ప్రణాళికా కాలంలో పూర్తి చేసుకోవాలి. తుంగభద్ర ఎగువ కాలువ పథకం క్రింద మూడవ ప్రణాళికా కాలంలో అదనంగా లక్ష ఎకరాలకు సాగు నీటి సౌకర్యం కల్పించాలని ఉద్దేశించాము.

అలాగే కడప-కర్నూలు కాలువక్రింద అదనంగా 78 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. స్వర్ణముఖి ఎడమ కాలువ పథకం, కల్యాణి రిజర్వాయరు, పులివెందల పథకం మొదలైన వాటివల్లకూడా మూడవ ప్రణాళిక కాలంలో రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుంది.

ఇలాంటి పథకాలు అమలు పరచడంతో పాటు కరువు వాతబడిన ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు అవసరమయ్యే తాత్కాలిక సహాయంఅందజేసి, ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత.

సహాయ కార్యక్రమాలు

అనంతపురం జిల్లా తీసుకుందాము. గడచిన అయిదేండ్ల లోను ఆక్కడి వరుసగా పంటలు దెబ్బతింటూనే ఉన్నాయి. ఆ జిల్లాలో సుమారు ఏడెనిమిది వందల గ్రామాలలో పంటలు పాడై పోవడంవల్ల తీవ్రమైన కరవు పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రభుత్వం వెంటనే కదిలింది, పీలైనంత సహాయం అందజేసింది. రూపాయిలో నాలుగణాలపంటు, అంతకు తక్కువ పంట మాత్రమే పండిన ప్రాంతాలలో శిస్తు పూర్తిగా మాఫీచేశారు. ఆపైన ఆరణాల వరకు పండిన ప్రాంతాలకు సగం శిస్తు తగ్గించారు. అదేవిధంగా వాణిజ్య పంటలపై వేసిన ప్రత్యేక పన్ను, ఆరణాలకు తక్కువ పంట పండినచోట పూర్తిగా రద్దు చేయడం జరిగింది. భూమిశిస్తు, తక్కావి అప్పుల వసూళ్లు వాయిదావేయడం కూడా జరిగింది.

1371 ఫసలీలో జిల్లాలోని పదకొండు తాలూకాలలోను మొత్తం 811 గ్రామాల్లో పంట నష్టం జరిగింది. ఈ ఫసలీలో కూడా శిస్తుమాఫీ చేయడానికి, పాత బకాయిల వసూళ్లు నిలుపు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ ఫసలీకి శిస్తు మాఫీ వల్ల ప్రభుత్వానికి పది పన్నెండు లక్షల రూపాయల ఆదాయం తగ్గిపోతుంది. పైగా 1367వ ఫసలీలోని భూమి శిస్తు బకాయిలను, సుమారు 84 వేం రూపాయలవరకు ప్రభుత్వం పూర్తిగా రద్దుచేసింది. అలాగే 1368 వ ఫసలీకి కూడా శిస్తు బకాయిలను రద్దుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వీటిమొత్తం సుమారు ఆరు లక్షల88 వేలుంటుంది. తక్కావీ ఋణాలు విరివిగా మంజూరు చేయడానికి, కొత్తగా బావుల నిర్మాణానికి, మంచినీటి బావులను బాగుచేయడానికి ఉద్దేశించిన అనేక ఇతర పథకాలనుకూడా మంజూరుచేసి ప్రభుత్వం అమలు పరిచింది.

అనంతపురంజిల్లాకు గతరెండు సంవత్సరాలలోను మొత్తం 44 లక్షల 66 వేలు మంజూరు చేయడం జరిగింది. ఇదికాక ప్రధానమంత్రి కరువు నివారణ నిధినుంచి 17 వేల రూపాయలు మంజూరైనది. ఇదే పొరుదల విషయంలో తగు ఏర్పాట్లు పూర్తి విధంగా గడచిన రెండేండ్లలో కరువు పనుల కానిదే యీ ప్రకృతి వైపరీత్యాల బాధ కోసం కర్నూలుజిల్లాకు 41 లక్షలు, కడప తప్పదు.



జిల్లాకు 25 లక్షలు, చిత్తూరు జిల్లాకు 25 లక్షలు మంజూరైంది

కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆదోని, పత్తికొండ, కోయిలకుంట్ల తాలూకాలు కడపజిల్లాలో రాయచోటి, జమ్మలమడుగు, కమలాపురం, పులివెందుల తాలూకాలు, చిత్తూరు జిల్లాలో మదనపల్లి, వాయల్పాడు, తిరుత్తని, చంద్రగిరి, చిత్తూరు, పుంగనూరు, కుప్పం తాలూకాలు, తరచుగా క్షామదేవతకు గురి అవుతూ ఉంటాయి. ఈ ప్రాంతాలన్నింటిలోను ప్రభుత్వం అవసరమైన సహాయక చర్యలను గైకొనడం జరిగింది. ఇదే విధంగా మన రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో - అంటే విశాఖ, శ్రీకాకుళం, హైద్రాబాద్, వరంగల్లు, ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్ మొదలైన జిల్లాలలోకూడా ఏ కారణంచేతనైనా పంటలు పాడైన పరిస్థితిలో ప్రభుత్వం రైతులనుఆదుకున్నది. ఈ అన్నిజిల్లాలలోను కలిసి గత రెండేండ్లలో కరువు పనుల నిమిత్తం ప్రభుత్వం కోటి రూపాయలకు పైగా మంజూరు చేసింది.

రాష్ట్రంలో కరువు ప్రమాదం మేర్పడి నప్పుడల్లా ప్రభుత్వ యంత్రాంగం కదిలి పని చేసేందుకే, ఇదంతా గొప్ప కోసం చెప్పడంకాదు. అది ప్రభుత్వం బాధ్యత ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధుల బాధ్యత. ఈ సహాయం చాలని కూడాకాదు, ఇంకా ఎంతో చేయవలసి ఉంది. నిజానికి యీ కరువు ప్రాంతాలు చంద్రునిలో మచ్చవంటివి. దక్షిణభారతానికి ధాన్యాగారమని ప్రసిద్ధికెక్కిన మన రాష్ట్రంలో కరువులు రావడం మన ప్రతిష్ఠకే భంగకరం. అయితే రాష్ట్రం నాలుగు మూలల నేర్పడు నీటి ఏర్పాట్లు పూర్తి కావడం వల్ల కరువు కాటకాలు తగ్గుతాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాలు కరువు కాటకాలు లేకుండా తయారయ్యాయి. ఇదే విధంగా మిగిలిన ప్రాంతాలు కూడా కరువు కాటకాలు లేకుండా తయారయ్యేటట్లు ప్రభుత్వం కృషిచేస్తుంది. ఇదే ప్రభుత్వం ధ్యేయం.

ఆంధ్ర యూనివర్సిటీ:

బి. ఫార్మ్, బి. ఏ. ఆనర్స్, ఎం. ఏ. పరీక్ష ఫలితాలు

వాల్తేరు, జులై 9— 1962 ఏప్రిల్, మే మాసాలలో జరిగిన కింది పరీక్షలలో దిగువ జిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:

బి. ఫార్మ్ (న్యూరెగ్యులేషన్స్)

పార్ట్ -1 ఇంటిగ్రేటెడ్

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: 185 88 89 91.

ఇంగ్లీష్‌లో: 181-ఏ 82 83 84 87 92 93.

ఫిజిక్స్‌లో: 184 86 90 94 95.

కెమిస్ట్రీలో: 181-ఏ 82.

బోటనీలో: 182 83 84 86 90 92 93.

జూఆలాజీలో: 181-ఏ 82 84 86 90.

పార్ట్ II

ఫస్ట్ క్లాస్: 231 మాత్రమే.

సెకండ్ క్లాస్: 226 29 39.

థర్డ్ క్లాస్: 234 మాత్రమే.

ఫార్మక్యూటికల్ కెమిస్ట్రీలో: 241 మాత్రమే.

ఈ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు: 225 28 30 35.

బి. ఏ. (ఆనర్స్) పార్ట్-I

పూర్తి పరీక్షలో: 243 46 47 48 50 51 52 53 55 66 79 81.

ఇంగ్లీషులో: 242 49 56 57 80.

జనరల్ ఎడ్యుకేషన్‌లో: 242 54 56 57 60 61 67 69 నుంచి 78 80 82 83.

నాలెడ్జ్ బ్రాంచి సబ్జెక్టులలో ఉత్తీర్ణులు: 258 67 69 నుంచి 78 82.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు: 259 62 65.

పార్ట్ I(a) బ్రాంచి V ఇంగ్లీష్ లాంగ్వేజి, లిటరేచర్‌లో ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు.

పార్ట్ II

బ్రాంచి I మాథమాటిక్స్:

ఫస్ట్ క్లాస్: 286 325.

సెకండ్ క్లాస్: 323 మాత్రమే.

థర్డ్ క్లాస్: 284 85 88 324.

బ్రాంచి II ఫిలాసఫీ

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: 330 మాత్రమే.

థర్డ్ క్లాస్: 327 28.

ఈ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు: 329.

ఎం. ఏ. ప్రీవియస్

బ్రాంచి I మాథమాటిక్స్‌లో: 346 48 49 50 51 53 58.

బ్రాంచి II ఫిలాసఫీలో: 363 మాత్రమే.

ఈ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు: 360 61 62.

ఫైనల్

బ్రాంచి I మాథమాటిక్స్

ఫస్ట్ క్లాస్: 512 21.

సెకండ్ క్లాస్: 506 10 13.

థర్డ్ క్లాస్: 509 16 22.

బి. కామ్. (ఆనర్స్)

పార్ట్ I

పూర్తి పరీక్షలో: 673 74 76.

ఇంగ్లీషులో: 668 69 70 72 77 78.

జనరల్ ఎడ్యుకేషన్‌లో: 670 72 77 78.

హిందీలో: 668 69 70 77 78.

పర్‌స్పెక్టివ్ సబ్జెక్టులలో: 668 81 82 83 85 86 87.

ఈ నెంబర్లు గల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు: 675 84.

బి. ఎస్‌సి. (ఆనర్స్) - న్యూ రెగ్యులేషన్స్

పార్ట్ I

పూర్తి పరీక్షలో: 731 33 36 50 57 63 85 89 99 801 02 08 09 11 19.

ఇంగ్లీషులో: 737 38 39 41 49 51 52 53 55 58 59 60 62 77 78 79 80 81 84 86 87 90 800 04 05 06 10 12 14 15 16 20 22 23 26.

జనరల్ ఎడ్యుకేషన్‌లో: 734 35 38 45 46 47 48 49 51 52 53 54 55 56 58 59 60 62 77 78 79 80 81 82 84 86 87 88 98 800 04 05 10 14 15 16 17 18 20 22 23 24 25 26.

సబ్‌సిడీయరీ సబ్జెక్టులు

మాథమాటిక్స్‌లో: 742 51 65 67 83 831 32.

ఫిజిక్స్‌లో: 732 34 35 42 43 44 77 78 79 80 81 84 86 87 88 91 92 93 94 97 814 16 31 32 35 36.

కెమిస్ట్రీలో: 749 53 74 812 23 25 26.

బోటనీలో: 810 మాత్రమే.

జూఆలజీలో: 798 800 04 05-ఏ.

ఈ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు: 764 68 69 71 73 803 21 28 30 34.

పార్ట్ II న్యూ-ఓల్డ్ రెగ్యులేషన్స్

ఫస్ట్ క్లాస్: మాథమాటిక్స్ మెయిన్ లేదు.

సెకండ్ క్లాస్: లేదు.

థర్డ్ క్లాస్: 837 81.

కెమిస్ట్రీ మెయిన్

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: 855 58 90.

థర్డ్ క్లాస్: 860 91 92.

ఈ నెంబరు గల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు: 857.

ఎం. ఎస్‌సి. (న్యూ రెగ్యులేషన్స్)

ప్రీవియస్

899 900 02 03 05 22 24 27 28 29 33 38 43.

ఫైనల్

మాథమాటికల్ ఫిజిక్స్

ఓల్డ్, న్యూ రెగ్యులేషన్స్

ఫస్ట్ క్లాస్: 1009 10 17.

సెకండ్ క్లాస్: 1011 12 13 15 16 18 19.

ఎం. ఎస్‌సి. (టెక్)

మెటిరియాలజీ, ఓషనోగ్రఫీ - మొదటి సంవత్సరం పరీక్ష:

మాథమాటిక్స్‌లో: 1294 96 98 300 01 03 నుంచి 10 12 15 16 25 26 29 40.

రెండవ సంవత్సరం పరీక్ష పార్ట్ Iలో: 1317 18 20 26 30.

ఈ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు: 1333.

పార్ట్-I-II

పూర్తి పరీక్షలో పార్ట్ II ఫైనల్

ఫస్ట్ క్లాస్: 1335 37.

సెకండ్ క్లాస్: 1336 39 40 41 42 44 45 46.

ఈ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు: 1338.

ఓల్డ్ రెగ్యులేషన్స్‌కింద 1347 నెంబరుగల ఒకే అభ్యర్థి పరీక్షకు హాజరు కాలేదు.

లైబ్రేరియన్‌షిప్‌లో సర్టిఫికెట్ పరీక్షలో: 1,2,4, 6 నుంచి 12 14 నుంచి 17 22 23 24 26 31 32 33 37 39 41.

ఎం. ఎల్. డిగ్రీ పరీక్ష — పార్ట్ I రిటెన్

ఈ పరీక్షలో 286 నెంబరుతో హాజరైన ఒకే అభ్యర్థి తప్పినారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

ఏప్రిల్‌లో జరిగిన ప్రాచ్య భాషా పరీక్షా ఫలితాలు

తిరుపతి, జులై 9— 1962 మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన ప్రాచ్య భాషా పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:

ఎంట్రెన్స్ - అరబిక్: లేదు.

మున్షీ-ఇ-ఫజిల్-ప్రిలిమినరీలో

ఫస్ట్‌క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: 2 మాత్రమే.

థర్డ్‌క్లాస్: 1 మాత్రమే.

మున్షీ-ఇ-ఫజిల్ ఫైనల్‌లో

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: 3 మాత్రమే.

థర్డ్ క్లాస్: 4 మాత్రమే.

అఫ్‌జల్ - ఉల్ - ఉలేమా ఫైనల్‌లో

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: లేదు.

థర్డ్ క్లాస్: 13 14.

తబీబ్ - ఇ - కామిల్ ప్రిలిమినరీలో

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: 7 9 10.

థర్డ్ క్లాస్: 8 మాత్రమే.

తబీబ్ - ఇ - కామిల్ ఫైనల్‌లో

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: లేదు.

థర్డ్ క్లాస్: 11 12

2 - బి విద్వాన్ కోర్సులో ఎంట్రెన్స్ పరీక్ష: 16 17 21 22 25 26.

విద్వాన్ 2 - ఎ (ప్రిలిమినరీ)

ఫస్ట్ క్లాస్: 50 మాత్రమే

సెకండ్ క్లాస్: 29 48 49.

థర్డ్ క్లాస్: 28 30 46 47 51.

విద్వాన్ 2 ఎ-ఫైనల్‌లో

ఫస్ట్ క్లాస్: 44 91.

సెకండ్ క్లాస్: లేదు.

థర్డ్ క్లాస్; 43 మాత్రమే.

విద్వాన్ 2-బి ప్రిలిమినరీలో

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: 87 మాత్రమే.

థర్డ్ క్లాస్: 32 38 40 54 55 57 59 62 63 65 71 81.

విద్వాన్ 2-బి-ఫైనల్‌లో

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్ 96 97.

థర్డ్ క్లాస్: 93 95 98 99 101 02 03.

విద్వాన్ 2-డి ప్రిలిమినరీలో లేదు.

విద్యాప్రవీణ-ఫైనల్‌లో లేదు.

భాషాప్రవీణ-ఫైనల్‌లో లేదు.

శిరోమణి-ప్రిలిమినరీలో

ఫస్ట్ క్లాస్: లేదు.

సెకండ్ క్లాస్: లేదు.

థర్డ్ క్లాస్: 45 మాత్రమే.

శిరోమణి-ఫైనల్‌లో

ఫస్ట్ క్లాస్: 41 మాత్రమే.

సెకండ్ క్లాస్: 42 89 మాత్రమే.

థర్డ్ క్లాస్: 90 మాత్రమే.

పూరీ కాంగ్రెస్ మహాసభ సన్నాహాలు

జిల్లా కాంగ్రెస్ కమిటీల పరిశీలన

భువనేశ్వర్, జులై 9 — ఒరిస్సాలోని అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీల కార్యనిర్వాహక వర్గాలు నిన్న ఇక్కడ సమావేశమై వచ్చే సంవత్సరం జనవరి నెలలో పూరీలో జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ మహాసభకు జిల్లాస్థాయిలో చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చించాయి.

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ పాణి ఈ సభకు అధ్యక్షత వహించారు.

సమావేశానంతరం శ్రీ పాణి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అఖిల భారత కాంగ్రెస్‌మహా సభకు వాలంటీర్లను చేర్చుకొనడానికి, ఆహ్వాన సంఘ సభ్యుల ఎన్నికకు ఒక కార్యక్రమం తయారు చేయబడిందని చెప్పారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీల మధ్య సహకారం పెంపొందింపజేయడానికై రాష్ట్రాన్ని మూడు లేక నాలుగు మండలకాంగ్రెస్ కమిటీలుగా విభజించాలనికూడా ఈ సమావేశం నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.

సింహళంలో ఫెడరల్ పార్టీ ఆందోళన

కొలంబో, జులై 9—నిన్న జాఫ్నాలో ఫెడరల్ పార్టీ కార్యవర్గం సమావేశమై ప్రభుత్వ భాషా విధానానికి వ్యతిరేకంగా తమిళ ప్రతిఘటనోద్యమాన్ని కొనసాగించడానికి నిశ్చయించింది.

సింహళంలో ఏకైక అధికార భాషగా సింహళీస్‌ను గుర్తిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది.



ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్ వారి శాఖ

22/391 జగన్నాథపురము మచిలీపట్టణములో

25 YEARS SILVER JUBILEE 1937—1962

ఎమ్. సిటి. ముత్తయ్య, చైర్మన్ సి. పి. దొరైకణ్ణు, జనరల్ మేనేజరు

IWT/IOB/1949

స్లోన్స్ బామ్ వాడి నొప్పిని వెంటనే పోగొట్టుకోండి

స్నాయువుల బెడుకులు, మెడ పట్టులు మరియు వీపు నొప్పులు, కీళ్ల ఉబ్బులు నాడీవ్యాధి మరియు నడుమునొప్పి మొదలగు నొప్పులకు నొప్పిగా ఉన్నచోట్లల్లా కొంచెము స్లోన్స్ బామ్ రాయండి. తక్షణమే దాని ఉపశమనము కూర్చే వేడి లోపలికి వ్యాపించి నొప్పిగా ఉన్న చోటుకు శుభ్రపరచే రక్తము క్రొత్తగా ప్రవహించుటలో సహకరించును. వెంటనే ఉపశమనము కలిగించే ఒక స్లోన్స్ బామ్ సీసాను ఎల్లప్పుడూ యింట్లో ఉంచుకోండి.

వాతరోగము * బెణుకులు * స్నాయువుల నొప్పులకు

వార్నర్-లేంబర్ట్ ఫార్మస్యూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపింపబడినది)

శ్రీ రాధాకృష్ణా రియిన్‌ఫోర్స్‌డ్ సిమెంటు పైప్స్ & ఫెర్రో కాంక్రీట్ వర్క్స్

హెడ్డాఫీసు: పాలకొల్లు ప॥ గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

గ్రాం: పైప్స్ టెలిఫోనులు: 112, 22

ఫ్యాక్టరీలు

1. నిడదవోలు (దక్షిణ రైల్వే)

టెలిగ్రాం: పైప్స్ టెలిఫోన్: 45

2. విజయనగరం (ఆగ్నేయ రైల్వే)

టెలిగ్రాం: పైప్స్ టెలిఫోన్: 292

అన్నిరకముల సైజులలోను, స్వదేశీయ, విదేశీయ ప్రమాణముల ప్రకారము

పైపులు (ప్రెషర్, నాన్‌ప్రెషర్), శానిటరీ పరికరములు, క్రీస్తు స్థంభములు, ఫెన్సింగ్ స్థంభములు, బెంచీలు, డిజైనులు వగైరా తయారుచేసి నిర్ణీతకాలములో అందజేయగలము.

ఇండియా ప్రభుత్వపు డైరెక్టరేటు జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్సు, న్యూఢిల్లీ వారియొక్క రిజిష్టర్డు కంట్రాక్టర్లు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao.